## జీవిత సభ్యతం

**2012 ఫిబ్రవరి- మార్చి నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | మార్చి, 12 | సి.హెచ్.విజయభాస్కర్, హైదరాబాద్ | రూ. 500.00 |
| 2. | మార్చి, 12 | వి.సూర్యనారాయణ, శ్రీకాకుళం | రూ. 500.00 |
| 3. | మార్చి, 12 | నాగేశ్వరాచారి, హైదరాబాద్ | రూ. 500.00 |
| 4. | మార్చి, 12 | కె.విజయ నరసింగరావు, కరీంనగర్ | రూ. 500.00 |
| 5. | మార్చి, 12 | జె.వి.నరసింగ రావు, బోల్లారం | రూ. 500.00 |
| 6. | మార్చి, 12 | డా. సోమరధి రవీందర్ | రూ. 1000.00 |
| 7. | మార్చి, 12 | జియాజు షోరూం, శ్రీకాకుళం | రూ. 500.00 |
| 8. | మార్చి, 12 | భద్రయ్య, ఖమ్మం | రూ. 500.00 |
| | | **మొత్తం** | **రూ. 4,500.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్:**
**ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500087 ఫోన్:99595-53218, malladisukku@gmail.com.**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2012-2014, **Dt.19-12-2011**

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 11 హైదరాబాద్ మార్చి 2012 పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-**



.
ing.
n has



# మెహెరస్థాన్-కొవ్వూరు

## 2012 ఫిబ్రవరి 28 – 2013 ఫిబ్రవరి 28 వరకు

# పసిడి పండుగ వేడుకలు

పశ్చిమ గోదావరి జిల్లా పావన గోదావరి నదీతీరాన కొవ్వూరులో మెహెరస్థాన్ 1963 ఫిబ్రవరి 25న ప్రారంభించారు. స్థానిక బాబా ప్రేమికులు శ్రీ కోడూరి కృష్ణారావు, కొవ్వూరులో మెహెర్‌స్థాన్ నిర్మాణానికి బాబావారి అనుమతి తీసుకొని, తన సొంత నిధులతో ఆలయ నిర్మాణం పూర్తిచేసి, 1963 ఫిబ్రవరి 28న 7.32 ని॥లకు లాంఛనంగా ప్రారంభించారు. ఆనాటి కార్యక్రమానికి బరోడా మహారాణి, శాంతాదేవి, మెహెర్‌బాబా కార్యదర్శి మరియు శిష్యుడు శ్రీ ఆదీ.కె. ఇరానీలను మెహెర్‌బాబా ప్రత్యేకంగా తమ ప్రతినిధులుగా ఆనాటి కార్యక్రమానికి పంపారు. అంతేకాదు, సరిగ్గా కొవ్వూరులోని మెహెరస్థాన్ కార్యక్రమం ప్రారంభించే సమయంలో అంటే ఉ. 7.32 ని॥లకు మెహెరాజాద్‌లో బాబా తన మండలివారందరితో పర్వర్దిగార్ ప్రార్ధనలు చేయించారు. ఈ సమయంలో నేను మెహెరస్థాన్‌లో అడుగిడుతున్నానని బాబా ప్రకటించారు. ఆనాటి నుండీ మెహెరస్థాన్ బాబా ప్రేమికులందరికీ ఒక ప్రత్యేక మెహెర్ దర్శనీయ స్థలంగా భాసిస్తోంది. 2013 ఫిబ్రవరి 28 నాటికి మెహెరస్థాన్ ప్రారంభించి 50 వసంతాలు నిండుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని 2012 ఫిబ్రవరి 28 నుండి స్వర్ణోత్సవ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. తొలి ప్రేమిక సహవాస్ శ్రీ కోడూరి వారి కుమారుడు శ్రీ కోడూరి ప్రసాద్ వారికుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనాయి. కాగా, రాష్ట్రంలో గల పలు బాబా సెంటర్లు ప్రతినెలా ఒక్కొక్క జిల్లా చొప్పున 2012 ఫిబ్రవరి 28 నుండి ప్రతి 2వ శని, ఆదివారాలలో ప్రత్యేక సహవాస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. **సహవాస్ నిర్వహించే రెండు రోజులలో మెహెరస్థాన్ ధర్మశాలలో బస ఉచితంగా ఏర్పాటు చేశారు. కాగా సహవాస్ వివరాలు ఇలా వున్నాయి. దయచేసి పరిశీలించండి....**

| **SCHEDULE OF SAHAVAS** |
|---|
| 1. 10th & 11th March-2012 - East Godavari Dist. |
| 2. 14th & 15th April-2012 - Guntur Dist. |
| 3. 12th & 13th May-2012 - Karimnagar, Adilabad Dist . |
| 4. 9th & 10th June-2012 - Krishna Dist . |
| 5. 28th & 29th July-2012 -West Godavari District & Mehersthan –Dharmashaala Anniversary. |
| 6. 18th & 19th August-2012 – Vishakhapatnam Dist |
| 7. 8th & 9th September-2012 – Rayalaseema dists & Karnataka & Tamilnadu Centres. |
| 8. 13th & 14th October-2012 - Vizianagaram Dist . |
| 9. 10th & 11th November-2012 - Nizamabad, Medak, Warangal Dist. |
| 10. 8th & 9th December-2012 - Srikakulam Dist. |
| 11. 12th & 13th January-2013 - Hyderabad. |





# మెహెర్‌బాబా సందేశం

Think well of those who think ill of you

ఇతరులు మీ చెడును ఆకాంక్షించినా,
మీరు ఎప్పుడూ అందరి మంచినీ ఆశించండి.

Meher Baba

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | బాబా జన్మదినోత్సవాలు | 6–11 |
| 3. | రానో గెల్లీ | 12–17 |
| 4. | పుస్తక పరిచయం | 18–19 |
| 4. | లార్డ్ మెహెర్ | 20–24 |
| 5. | కృష్ణనాయర్ | 25–31 |
| 8. | బాబా సర్వజ్ఞుడు | 32 –34 |
| 9. | మా మాటలు | 35–37 |
| 10. | ప్రార్ధనలు | 38–39 |


**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# ముంబయిలో బాబా ప్రేమిక సహవాస్

1922 జూన్ 7న కొంతమంది శిష్యులతో ముంబాయిలోని మంజిల్ –ఇ– మీంలో మెహెర్‌బాబా తన తొలి ఆధ్యాత్మిక ఆశ్రమాన్ని నెలకొల్పారు. మెహెర్‌బాబా ఆ ఆశ్రమాన్ని నెలకొల్పి 90 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా 2012 జూన్ 6 నుండి 7 తేదీలలో ముంబాయిలో ప్రత్యేక ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేశారు. ఆసక్తిగలవారు ఈ రెండ్రోజుల సహవాస్‌లో తప్పక పాల్గొనవల్సిందిగా డా॥ ఎస్. నాగేంద్ర ప్రసాద్, హైదరాబాద్ (94406 02754) కోరుతున్నారు. మరిన్ని వివరాలకు డా॥ ప్రసాద్ లేదా శ్రీ బి.రామకృష్ణయ్యలను సంప్రదించగలరు.

# ఢిల్లీ బాబా సెంటర్ 60వ వార్షికోత్సవం

2012 డిశంబరు 1–3 తేదీలలో నూ ఢిల్లీ లోని స్థానిక బాబా సెంటర్ 60వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు ఆహ్వానం పంపారు. ఆసక్తి గల వారు తప్పక పాల్గొన గలరు. మరిన్ని వివరాలకు కార్యదర్శి, ఢిల్లీ బాబా సెంటర్, ఫోన్: 011–43169000 సంప్రదించగలరు.

# ఆంధ్రా రెస్టు హౌసు

నేడు ఆంధ్రా రెస్టు హౌసులో మొత్తం 300 మందికి వసతి కల్పించడానికి వీలుంది. 2012 జనవరిలో జరిగిన 43వ అవతారుని అమరతిథిలో 300 మందికి పైగా రెస్టుహౌసులో వసతి పొందారు.

ప్రస్తుతం రూ 25,000 చెల్లించి మొత్తం 114 మంది జీవిత సభ్యులుగా నమోదు చేయించుకున్నారు. కాగా, మరో 20 మందికి జీవిత సభ్యత్వం తీసుకునే అవకాశం వుంది. ఆసక్తిగలవారు త్వరపడగలరు.

ఇంతవరకూ జీవిత సభ్యులుగా నమోదు చేయించుకున్నవారు దంపతులు తమ ఫోటోలు తక్షణం పంపి సభ్యత్వ సర్టిఫికేటు పొందవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై. యస్. రావు కోరుతున్నారు.

అలాగే, రెస్టుహౌసులో మరో 45 మంచాలు ప్రత్యేకంగా మహిళల కోసం కేటాయించేందుకు కొనుగోలు చేయాలని ప్రతిపాదించడమైంది.

ఇందుకుగాగల ఖర్చు రూ.1.45 లక్షలను బాబా ప్రేమికులు కనీసం ఒక్కొక్కరు వెయ్యి రూపాయల చొప్పున విరాళాలు పంపవలెనని శ్రీ రావు కోరుతున్నారు.





# సంపాదకీయం సుజనులారా!!

*"OBEY ME CHEERFULLY. TO OBEY ME NOW WHEN YOU HAVE NOT YET CONSICOUSLY EXPERIENCED MY GREATNESS IS A GREAT THING BECAUSE MUCH OF THE VALUE OF OBEDIENCE IS LOST, ONCE CONVICTION IS TRANSFORMED INTO ACTUAL CONSCIOUS KNOWLEDGE OF MY REALITY".*

**– MEHER BABA**

"నా అవతార ప్రకటీకరణ త్వరలో జరుగనుంది.

నా అవతార ప్రకటీకరణకు ముందర ఎవరైతే నన్ను మానవ రూపంలో వచ్చిన భగవంతునిగా నమ్మి నాకు విధేయులుగా వుంటారో వారు ధన్యులు" అని బాబా పలు సందర్భాలలో స్పష్టం చేశారు.

నా అవతార ప్రకటీకరణ తర్వాత యావన్మంది ప్రజలు నన్ను భగవంతునిగా ఆరాధిస్తారు.

అర్జునుడు యుద్ధ భూమిలో శ్రీకృష్ణుడి విశ్వరూప దర్శనం పొందాకనే శ్రీకృష్ణుడు భగవంతుడన్న విషయం గుర్తించి విధేయతతో ఆయన చెప్పినట్లు అనుసరించాడన్న సంగతి మీకు తెలుసు. ఆ మాదిరి విధేయతకు ప్రాధాన్యత ఏమీ లేదన్నారు బాబా. అదేమాదిరిగా నా అవతార ప్రకటీకరణ తర్వాత నా పట్ల విధేయత చూపేవారికి ఎలాంటి విశిష్టత, ప్రాముఖ్యత ఉండదు.

ఈనాడు ఎవరైతే నా పట్ల విధేయతతో వుంటారో, అట్టివారే ధన్యులు అని బాబా పలుమార్లు స్పష్టం చేశారు. నా అవతార ప్రకటీకరణ తర్వాత మీరు నా గురించి పలువురికి తెలియజేయాల్సిన అవసరం కూడా ఏమీ వుండదని బాబా అన్నారు.

బాబా నామవ్యాప్తికి మీరు ఏదైనా చేయదలిస్తే ఇదే మంచి సమయం...

భలే మంచి సమయమని మనం గుర్తించాలి.

ఇందుకోసం చతుష్షష్ఠి కళలలో మనకెందులో నైపుణ్యత ఉంటే దాన్ని ఎంచుకుని పదునుపెట్టాలనుకోవడం సబబు.

కాబట్టి, సుజనులారా! ఇంకా జాప్యం చేయడం తగదు. మెహెర్‌బాబా మాటల్లోని ఆంతర్యం గుర్తించి, బాబా జన్మదినోత్సవ కార్యక్రమాలకు కొనసాగింపుగా, బాబా నామవ్యాప్తి కార్యక్రమాన్ని రాబోయే రోజుల్లో మరింత ముమ్మరం చేయాలనుకోవడం ముదావహం.. ❀

# బాబా జన్మదినోత్సవాలు

## ప్రత్యేక వ్యాసం

యావత్తు ప్రపంచంలోని బాబా ప్రేమికులు **ఫిబ్రవరి 25న** మెహెర్‌బాబా జన్మదినోత్సవాన్ని ఎంతో వేడుకగా జరుపుకున్నారు. ఆ రోజున తెల్లవారుఝామున 5 గంటలకే బాబా ప్రేమికులు వారి వారి బాబా సెంటర్లలో ప్రార్థనలు, ఆరతి, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. నగర సంకీర్తనలు నిర్వహించారు. సప్తవర్ణ పతాకాలను ఎగుర వేశారు. ధుని వెలిగించారు. కొన్ని బాబా సెంటర్లవారు ముఖ్యంగా ఉత్తర ఆంధ్రాలోని విజయనగరం, శ్రీకాకుళం సెంటర్లవారు తమకు తోచిన రీతిన ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంచారు. అనాథలను ఆదుకునే రీతిలో దుస్తులు పంపిణీ చేశారు. హైదరాబాద్ కోఠి సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 75 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరికొన్ని సెంటర్లవారు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎవరు ఏ కార్యక్రమం చేపట్టినా అందరి ఉద్దేశ్యం ఒక్కటే. అవతార్ మెహెర్‌బాబాను సంతోషపరచాలన్నదే కావడం విశేషం.

మెహెర్‌బాబా తన 60వ జన్మదినోత్సవ సందర్భంగా ఇచ్చిన ఒక సందేశంలో

**మనందరం ఒక్కటే. భగవంతుడు ఒక్కడే సత్యం.**

**మిగిలినదంతా అసత్యం అని స్పష్టం చేశారు.**

(**We are all one, that God alone is real and that all else is false)**

మెహెర్‌బాబా పూనే మహా నగరంలో ససూన్ అసుపత్రిలో 1894 ఫిబ్రవరి 25న షిరీన్‌మాయి, షిరియార్జీ జొరాస్ట్రియన్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు. 1969 జనవరి 31న బాబా తన భౌతికదేహం త్యాగం చేశారు. అనంతరం, ఆయన్ని ఏడు రోజులపాటు, అంటే, ఫిబ్రవరి 7 దాకా , అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రం నుండి ఐదు కిలో మీటర్ల దూరంలో గల మెహెరాబాద్‌లో గల సమాధిలో మెహెర్‌బాబాను బాబా ప్రేమికుల దర్శనార్థం వుంచారు. ఏడవ రోజున, అంటే, ఫిబ్రవరి 7న సమాధి చేశారు. జొరాస్ట్రియన్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 7వ తేదీ, అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవం అయ్యింది. పుట్టినరోజునాడే అవతారుని అమరతిథి కూడా అయింది. ఇదే అవతారుని విశిష్టత. జనన మరణాలకు తాను అతీతుడనని మెహెర్‌బాబా 1950వ దశకంలోనే ప్రకటించారు. మెహెర్‌బాబా ఒక సందేశంలో ఇలా అన్నారు.... I am never born, I never die. Yet, every moment, I take birth and undergo death. The countless illusory births and deaths are necessary landmarks in the progression of man's consciousness to Truth — a prelude to the Real Death and Real Birth. Real Death is when one dies to self, and Real Birth is, when dying to self, one is born in God, to live forever His eternal life consciously. I say with divine authority today that I am the Ancient One and the slave of those who really love me.





మెహెర్‌బాబా తానేమీ మహత్యాలు చేయనని అనేక సందర్భాల్లో అన్నారు. తనను నిరంతరం హృదయపూర్వకంగా స్మరించమన్నారు. నీవు ఎల్లప్పుడూ ద్వేషించే వాళ్ళతో కూడా ప్రేమగా ఆప్యాయతతో వుండటం అలవరచుకోమన్నారు. అలా చేయడమే తనను ఆరాధించడమని స్పష్టం చేశారు.

**ఐతే, మనబోటి సామాన్యులకు ఈ పథంలో పయనించడానికి చాలా కాలం పట్టవచ్చు.**

అన్ని కష్టాలకు ఒక చిట్టచివరి గమ్యం అనేది వుంటుంది. ఆధ్యాత్మిక చింతనకు మాత్రం అంతం అనేది లేదు. ఆధ్యాత్మిక ఆనందం అనంతమైనది, శాశ్వతమైందని అని అంటూ మీ మంచితనం, చెడు లక్షణాలు అన్నీ నాకు సమర్పించి, నాలో మీరు అనంత ఆనందాన్ని అనుభవించమని బాబా ఒక సందేశంలో పేర్కొన్నారు.

బాబావారిచ్చిన ఈ సందేశాన్ని ఒకసారి పరిశీలించండి.

"I may give you nothing". I may give you more, much more than you expect, or may be nothing, and that nothing may prove to be everything. So I say, come with open hearts to receive much or nothing from the Divine Beloved.

Come to receive not so much of My words but of My Silence.

God does everything and in another sense does nothing.

Although God does nothing, those who approach Him with love and surrender derive everything that matters in the spiritual realm.

**ఈ సందేశానికి స్వేచ్ఛానువాదం ఇలా వుంది....**

నేను బహుమతిగా నీకేమి ఇవ్వకపోవచ్చు. నీవు ఆశించిన దానికంటే కూడా ఎక్కువ నేను బహుమతిగా ఇవ్వవచ్చు. లేదా ఏమీ ఇవ్వకనూ పోవచ్చు. అయితే, నేను ఏ బహుమతీ ఇవ్వకపోవడమే ఎన్నో బహుమతులు ఇచ్చినట్లు కూడా. కాబట్టి, నేను బహుమతి ఇచ్చినా, ఇవ్వకపోయినా, ఏమిచ్చినా అందుకునేందుకు వీలుగా మీలో ఎలాంటి ఆలోచనలు, కోరికలు లేకుండా నా దగ్గరకు రండి అని బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు. అలాగే, నేనేదో సందేశమిస్తానని, నా మాటలు వినడం కోసం కాకుండా, నా మౌనాన్ని అర్థం చేసుకోవడానికి నా దగ్గరకు రండి అని బాబా తన ప్రేమికులకు పిలుపు ఇచ్చారు. భగవంతుడు మిమ్ముల్ని అన్ని విధాల ఆదుకుంటాడు.

లేదా ఏమీ ఆదుకోలేకపోవచ్చు. భగవంతుడు ఏమీ చేసినా, చేయకపోయినా, ప్రేమతో, అంకితభావంతో, విధేయతతో, ఆయన దరి చేరితే, ఆధ్యాత్మికంగా అనంతమైన సహాయం ఆయన ద్వారా మీకు లభిస్తుందని బాబా తన ప్రేమికులకు స్పష్టం చేశారు.

మెహెర్‌బాబా అంటే తెలుగులో సమానార్థంగా **దయగల తండ్రి** అని చెప్పుకోవచ్చు. ఆయన ప్రేమావతారుడు. ప్రేమతో దేనినైనా సాధించవచ్చుని బాబా సందేశం.

మెహెర్‌బాబా ఏ మతానికి చెందినవాడు కాదు.

అన్ని మతాలు ఒక్కటే అంటూ- **'ప్రేమ'** తన మతం అని బాబా పలుమార్లు ప్రకటించారు.

## 1963లో బాబావారి జన్మదినోత్సవం

1963లో బాబావారి జన్మదినోత్సవానికి అహ్మద్‌నగర్ పోస్టాఫీసుకి పుంఖానుపుంఖాలుగా టెలిగ్రాంలు వచ్చిపడుతున్నాయి. ఆ రోజుల్లో టెలిగ్రాంలంటే కంప్యూటర్ల మీద కాదు కదా. టిక్ టిక్ మని చేత్తో టెలిగ్రాఫిక్ మాస్టారు కొడుతూ, దాన్ని ఆ తర్వాత డికోడ్ చేసి, ఇంకు కలంతో రాసి పంపేవారు. ఇప్పుడా విధానం చూద్దామన్నా లేదునుకోండి.

ఆ రోజుల్లో బాబా కార్యదర్శి ఆదీ.కె.ఇరానీకి అసిస్టెంటుగా ఫెర్రంజీ అనే బాబా ప్రేమికుడు ఉండేవాడు. అహ్మద్‌నగర్ టెలిగ్రాఫ్ ఆఫీసుకి అసంఖ్యాకంగా వస్తున్న టెలిగ్రాంల బట్వాడాకి తగినంత మంది మెసెంజర్లు పోస్టాఫీసులో లేరని చెప్పి, ఆ టెలిగ్రాంలను తీసుకోవడానికి బాబా తరఫునుంచి ఎవరినైనా పంపమంటే ఆదీజీ తన అసిస్టెంటైన ఫెర్రంని పంపాడు.

స్థానిక పోస్టాఫీసువాళ్ళు ఎవరీ మెహెర్‌బాబా.. ఒక్కనికి ఇన్ని వేల సంఖ్యలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపే టెలిగ్రాంలు వస్తున్నాయని వారు ఆశ్చర్యపడుతున్నారని మెహెరాబాద్‌లో వుంటున్న బాబా మండలి సభ్యుడైన ఏరుచ్‌కి పంపిన ఒక లేఖలో ఆనాటి సన్నివేశాన్ని ఫెర్రం రమణీయంగా వర్ణించాడు.

పూనే, ముంబాయి పోస్టాఫీసు వాళ్ళు కూడా వరుసగా వస్తున్న ఈ టెలిగ్రాంల ధాటిని చూసి ఆశ్చర్యపడ్డారని ఫెర్రం తన లేఖలో పేర్కొన్నాడు.

మాసి పోయిన గడ్డం, లూజు పంట్లాంపై బుషర్టు వేసుకుని, కాళ్ళకు హవ్వాయి చెప్పులతో వున్న నన్ను చూసి మెహెర్‌బాబా ప్రతినిధిగా పోస్టాఫీసువాళ్ళు తనకెంతో మర్యాద చేశారని..

**సార్** ..సార్ అని పిలిచారని, కూర్చోడానికి స్టూలు ఇచ్చి మర్యాదలు చేసారని, ఫెర్రం ఏరుచ్‌కి రాసిన లేఖలో ఉటంకించాడు.

సామాన్యుడనైన తనకు వారు అసాధారణంగా గౌరవించారని ఫెర్రంజీ అనాటి విశేషాలు వివరిస్తాడు... ఇదిలావుంటే....





## 1964లో బాబావారి జన్మదినోత్సవం

1964 ఫిబ్రవరిలో బాబా జన్మదినోత్సవ వేడుకలనాడు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో మరో విశేషం జరిగింది.

టెహ్రాన్‌లో మసీదుల్లో ప్రార్థనలు చేసే ఇమామ్‌కి ఆ రోజు తెల్లవారుఝామున కలలో అవతార పురుషుడైన **సాహెబ్-ఇ-జమానా** ఈ భూమ్మీద జన్మించాడని, టెహ్రాన్‌లో ఓ ఇంట్లో వున్నాడని, ఆ ఇంటి అడ్రస్ ఇతర వివరాలు ఒక అశరీరవాణి ద్వారా వినపడుతుంది. ఇమామ్‌కి ఈ కల చాలా స్పష్టంగా, వాస్తవంగా కళ్ళెదుట ఉన్నదిఉన్నట్లు అనుభూతి కలుగుతుంది. దాంతో తెల్లవారగానే, తాను కన్న కల ఆధారంగా అవతారుడు ఉన్న ఇంటిని వెదికి పట్టుకుని ఆ తలుపు తడితే, ఆ ఇంటి తలుపు తెరిచిన వ్యక్తితో తాను సాహెబ్ – ఇ –జమానా దర్శనార్థం వచ్చానని తాను కన్న కల గురించి ఇమామ్ అన్ని వివరాలు చెప్పాడు.

ఆ ఇంట్లో వుంటున్న వ్యక్తి ఎవరో కాదు..ఆతని పేరు అస్ఫాన్‌డైర్ విసాలి.

ఇతను మెహెరాబాద్‌లో 1920వ దశకంలో మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా నిర్వహించిన మెహెర్ ఆశ్రమంలో చదువుకున్నాడు. ఆతను ఇటీవల కాలంలో 1963లో పూనేలో మెహెర్‌బాబాను దర్శించుకున్నాడు. ఆ వచ్చిన ఇమామ్ మాటలు విని అస్ఫాన్‌డైర్, ఆతని భార్య కళ్ళు చెమ్మగిల్లాయి. వారింట్లోనే చాలాకాలంగా బాబా సెంటర్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఇమామ్ బాబా సెంటర్‌లోని అవతారుని నమస్కరించుకుని ఆ దరిమిలా అక్కడనించి నిష్క్రమించాడు..

మెహెర్‌బాబా చాలా స్పష్టంగా ఇలా అన్నారు.

**ఈనాడు నా మాటలు విశ్వసించి** ఈనాడు నా మాటలు విశ్వసించి ఎవరు నన్ను అవతారునిగా స్వీకరించి, నన్ను ప్రేమించి, నాకు విధేయులుగా వుంటారో అట్టి వారు ధన్యులు. వీరు నా ఎడల చూపే విధేయత చాలా

**IT MUST BE NOW & NOT THEN**

**- MEHER BABA**



"OBEY ME CHEERFULLY. TO OBEY ME NOW WHEN YOU HAVE NOT YET CONSICOUSLY EXPERIENCED MY GREATNESS IS A GREAT THING BECAUSE MUCH OF THE VALUE OF OBEDIENCE IS LOST, ONCE CONVICTION IS TRANSFORMED INTO ACTUAL CONSCIOUS KNOWLEDGE OF MY REALITY".

గొప్పది..నిజమైనదీ అన్నారు బాబా. నా మౌన విరమణానంతరం, నా అవతార ప్రకటీకరణ తర్వాత యావత్తు విశ్వం నన్ను గుర్తించడమే కాదు. అవతారునిగా స్వీకరిస్తారు. గొప్పగా ఆరాధిస్తారన్నారు.

ఆనాడు మానవాళికి నన్ను అవతారునిగా స్వీకరించడం మినహా వారికి మరొక గత్యంతరం కూడా వుండదు. **(......then, I will be not only the expected One, but I will be the accepted One).**

ఆనాడు మీరు నా ఎడల చూపే విధేయతకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదని బాబా రెండు ఉదాహరణలుగా ఒక సందేశంలో ఇలా పేర్కొన్నారు.

బోనులో వున్న సింహం ఎంత గర్జించినా ఆ దారిన పోయే ఎంత చిన్న జంతువూ సింహాన్ని చూసి భయపడదు.

అదే ఆ సింహం బోను లోంచి బయటపడితే, అడవిలో వున్న పెద్ద పెద్ద జంతువులు సయితం గజగజలాడతాయి.

మృగరాజుకి అడుగులకు మడుగులు ఒత్తుతాయి.

అత్యంత విధేయతతో వుంటాయి. ఇది జగమెరిగిన సత్యం.

అదే మాదిరి, నేను మౌనంలో వున్నంత కాలం బోనులో వున్న సింహంలాంటివాడినన్నారు బాబా.

## మరో ఉదాహరణలో,

కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునిడిని విల్లు ఎక్కుపెట్టవయ్యా అంటే ఆతను శ్రీకృష్ణుడికి ఏమని జవాబిచ్చాడో భగవద్గీతలో వివరంగా ఉంది కదా...

యుద్ధ భూమిలో ఉన్నవారందరూ తన బంధువులని, సోదరులని అర్జునుడు వాపోయాడు కదా అని బాబా అన్నారు.

అదే పార్థుడు శ్రీకృష్ణుడి విశ్వరూప దర్శనం పొందాక,

భగవాన్ కృష్ణుడి మాటలకు ఏ మాదిరిగా అర్జునుడు కట్టుబడి వున్నాడో,

ఆతను చూపిన విధేయత మనకు తెలుసు.

ఐతే, శ్రీకృష్ణుడి విశ్వరూప దర్శనం పొందాక

అర్జునుడు చూపిన విధేయతకు ఎలాంటి విశిష్టత, ప్రాధాన్యత లేదని బాబా వివరించారు.

కృష్ణ పరమాత్మ భగవంతుడు అని తెలిసాక

అర్జునుడు ఒక్కడేనా...యావన్మంది

ఆయనకు మోకరిల్ల లేదా అని బాబా ప్రశ్నించారు.

అలాగే, నా మౌన విరమణకు మునుపు





మీరు నా ఎడల చూపే విధేయతే

అత్యంత విలువైనదిగా గమనించండని

బాబా సూక్ష్మంగా తన ప్రేమికులను హెచ్చరించారు. నా మౌన విరమణ తర్వాత,

నా అవతార ప్రకటీకరణ తర్వాత

యావత్తు విశ్వం నన్ను భగవంతునిగా ఆరాధిస్తుంది. అప్పుడు మీరు చేయగల్గింది ఏమీ ఉండదు అని బాబా తన సందేశంలో ప్రకటించారు.

కాబట్టి మీకిదే మంచి సమయం. భలే మంచి సమయం. ఈ సమయం మించిపోతే దొరకదు.

సుజనులారా...

బాబా నామాన్ని పలువురికి తెలియజేయండని బాబా కార్యదర్శి మరియు శిష్యుడైన ఆదీ. కె. ఇరానీ ఒక సందర్భంలో అన్నారు.

ఆదీజీ ఇంకా ఇలా అన్నారు ....

బాబా నామాన్ని మీరెలా తెలియజేస్తారు...

అది మీ ఇష్టం. అదేదో మీ శక్తి సామర్థ్యాలను బట్టి వుంటుంది.

మీకున్న లలిత కళల ద్వారా, వక్తృత్వం ద్వారానో, రచనల ద్వారానో,

లేదా మీరు కేటాయించ గల సమయం, డబ్బు, శ్రమ, మరి ఇతర శక్తి యుక్తులు ద్వారా.. వ్యక్తిగతంగా గానీ లేదా సంఘటితంగానీ ...బాబా నామవ్యాప్తికి కృషి చేయమని హితవు చెప్పాడాయన. ఆ చేసేదేదో ఎప్పుడో .. ఎక్కడో కాదు.... ప్రస్తుతమే..ఇప్పుడే.. అదేదో ప్రారంభించమని సూచించాడు ఆదీజీ.

బాబా గురించి మాకు తెలియజేయలేదని భవిష్యత్తరాలవారు మనల్ని నిందించకుండా ...బాబా నామాన్ని పలువురికి చేరవేసే ప్రయత్నం చేపట్టండని...

ఆదీజీ తన స్వానుభవంతో సూచించాడు. కాబట్టి బాబా ప్రేమికులారా...! ఆలోచించండి...సరైన తక్షణ చర్యలు చేపట్టండి...!!!

**(అవతార్ మెహెర్‌బాబా 118వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా 2012 ఫిబ్రవరి 25న, హైదరాబాద్‌లోని జూబ్లీహిల్సు బాబా సెంటర్‌లో శ్రీ నోరి హనుమంతరావు గారు చేసిన ప్రసంగం ఆధారంగా...)**

**IN THE WORDS OF ADI. K. IRANI, Meher Baba's Secretary & Deciple:**

*Time, money, labour, skill, art, literature, and rhetorics must be utilised for the work, whatever each can go either as a single move or as a group co-operation towards fulfillment of the object namely "**Baba's Work**".*

***

*Hence what we can do towards above in anyway, in any measure, it must be **NOW and not then.***

***Let not posterity blame us for any failure in this regard.***

ప్రత్యేక వ్యాసం

# రానో గెల్లీ



ఆమె అమెరికన్ దేశీయురాలు.

గొప్ప చిత్రకారిణి.

పారీస్‌లో వున్న తన స్నేహితురాలి ద్వారా మెహెర్‌బాబా గురించి తెలుసుకుని, బాబాని తొలిసారిగా 1933వ సంవత్సరంలో బాబాని లండన్‌లో దర్శించుకున్నారామె.

ప్రతి అవతారుని కాలంలో భగవత్ చైతన్యం గలవారు కొందరుంటారు. వారు తమ అవతారుడి దర్శనం పొంది ఆయనికే తమ జీవితం అంకితమిస్తారు. ఆ కోవకు చెందినదే శ్రీమతి రానో గెల్లీ అని చెప్పుకోవాలి.

1930వ దశకంలో అవతారుడి దర్శనం పొందిన కొద్దిమంది పాశ్చాత్యులలో రానో గెల్లీ ఒకరు. ఆ దరిమిలా బాబా స్త్రీ మండలిలో చేరిన ప్రప్రథమ పాశ్చాత్య మహిళగా రానో గణుతికెక్కింది.

బాబా స్త్రీ మండలి సభ్యురాలిగా 1937 ప్రాంతంలో అమెరికా నుంచి శాశ్వతంగా మెహెరాజాద్‌కు తన తల్లితో సహా వచ్చి ఆమె స్థిరపడ్డారు.

1986 డిశంబరులో ఆమె బాబాలో ఐక్యమయ్యారు. సుమారు ఐదు దశాబ్దాలు బాబావారి దివ్యప్రేమలో తరించారామె.

శ్రీమతి రానో గెల్లీ 1982 ప్రాంతంలో ది గ్లో ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలను మెహెర్‌బాబా పాఠకుల కోసం ప్రత్యేక శీర్షికగా ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించండి. ఇకపై ఆమె మాటల్లోనే.. ...

## బాబా మండలి

బాబాకు సన్నిహితంగా కేవలం మెహెరాజాద్‌లో వున్న వారిని మాత్రమే బాబా మండలివారనడం కరెక్టుకాదనేవారామె.

ఈ విషయంలో మెహెర్‌బాబా చెప్పిన మాటలు ఉటంకిస్తూ –

'నన్ను ఎలా ప్రేమించాలో ఆ విధంగా ప్రేమించే వారందరూ, వారెక్కడున్నా నా





మండలి సభ్యులే' – మెహెరాజాద్‌లో వున్నవారు మాత్రమే బాబా మండలి అని ప్రత్యేకంగా పేర్కొనడం సబబు కాదని మెహెర్‌బాబా స్పష్టం చేశారని ఆమె గుర్తుచేశారు.

'ప్రేమ, విధేయత, నిస్వార్థ సేవలు' – ఇవీ బాబా తన ప్రేమికుల నుండి ఆశించేవారని విధేయత గురించి ఆమె ఒక సంఘటన గురించి ఇలా వివరించారు.

బాబా చెప్పిన మాటల్ని తు.చ. తప్పక అమలు జరపాలి.

బాబా ఆజ్ఞల్ని అమలుచేయడంలో ఒకవేళ అనేక కష్టాలు ఎదుర్కోవల్సివచ్చినా, లేదా చివర్లో అపజయం పాలైనా ఫరవా లేదు. మానవ ప్రయత్నంగా బాబా ఆజ్ఞను పాటించడమే ప్రధానం. మనం చేయగల్గినదంతా చేసి, చివరాఖరకు ఫలితాన్ని బాబాపై మోపడమే మనం చేయగల్గిన పని అని ఆమె తన స్వానుభవంలో జరిగిన ఒక సంఘటన గురించి ఇలా వివరించారు.

ఒకసారి ఉత్తరాది రాష్ట్రంలో రైల్లో ప్రయాణిస్తున్నాం.

స్త్రీ మండలి నుంచి నేను కాకుండా మరో ముగ్గురం స్త్రీల ప్రత్యేక బోగిలో వున్నాం.

పురుషమండలితో కల్సి బాబా మరో బోగిలో ప్రయాణిస్తున్నారు.

బాబావారి ఆదేశం ఏమంటే మా స్త్రీల కంపార్ట్‌మెంట్‌లోకి మగవాళ్ళు ఎవర్నీ అనుమతించవద్దని ఉన్నవాళ్ళందరిలో వయస్సులో పెద్దదాన్నైన నాకు అప్పజెప్పారు.

అలా ప్రయాణం చేస్తుంటే, అదేదో రైల్వే స్టేషన్‌లో కొందరు సింధీ స్త్రీలు ఒక పదిమందికి పైగా గుంపుగా మా బోగిలోకి ఎక్కారు. ఆ స్త్రీలతోపాటు ఒక పెద్ద యువకుడు కలిసి మా బోగీలోకి ఎక్కారు.

నేను ఆ కుర్రాడిని మరో బోగిలోకి పంపమని స్త్రీల కంపార్ట్‌మెంటులో పురుషులు ప్రవేశించరాదని గట్టిగా చెప్పాను.

ఆ ఆడవాళ్ళు నా మాట పట్టించుకోలేదు.

నేను ఆ కుర్రాడితో మరో బోగి చూసుకోమని స్పష్టంగా చెప్పాను.

ఏమైనా సరే తాను కూడా తన వారితో ఉండాల్సిందేనని గట్టిగా జవాబిచ్చాడు.

దాంతో నాకు చాలా కోపం వచ్చింది. అతడిని మెడపట్టి క్రిందకు గెంటయ్యాలన్నంత కోపం వచ్చింది. నేను కనుక ఆ పని చేస్తే – అదో పెద్ద పోలీసు కేసు అయి, బాబాకు తలనొప్పిగా పరిణమిస్తుందని నాలో నేను తమాయించుకున్నాను.

నాతోపాటు వున్న మిగిలిన ముగ్గురు స్త్రీ మండలి వారిని బోగిలో ఓ మూలగా నిల్చోమని చెప్పి, నేను రైలు దిగి నేరుగా బాబా వున్న కంపార్ట్‌మెంట్ దగ్గర కెళ్ళి, బాబాతో జరిగినదంతా చెప్పాను. ఆ కుర్రాడిని బలవంతంగా దించేయడానికి బాబా అనుమతి కోరాను.

బాబా అందుకు అనుమతించలేదు సరికదా, చిన్నగా నవ్వి, ఫర్వాలేదు – కోపం వద్దు – వెళ్ళు – నీ కంపార్ట్‌మెంట్ కెళ్ళమని – డోంట్ వర్రీ అనే అభయంతో నన్ను వెనక్కి



రానో గీసిన చిత్రం

పంపేశారు.

నేను అలాగేనని చెప్పి నా బోగి దగ్గరకు వెళ్తుండగా, ఆ సింధీ స్త్రీల బృందం మరో కంపార్ట్‌మెంట్ వెదుక్కుంటూ వెళ్ళిపోతుండటం కన్పించింది.

నేను మా బోగిలోకి వెళ్ళాక బాబా స్త్రీ మండలి సభ్యురాలు 'మణి'ని ఏం జరిగిందని అడిగాను.

తనకేం తెలియదని, వారంతట వారే దిగి వెళ్ళిపోయారని మణి చెప్పింది.

చిత్తశుద్ధిగా మన ప్రయత్నం చేయాలి. ఫలితం బాబానే చూసుకుంటారని రానో ఎంతో సున్నితంగా, సరళంగా ఆమె ఆ సంఘటన వివరించారు.

## బాబా పట్ల విధేయత

బాబా పట్ల విధేయత గురించి ఆమె స్వానుభవంలో మరో సంఘటన ఇలా వివరించారు.

ఒక సందర్భంలో కొంతకాలంపాటు డబ్బు, పురుషులను పొరపాటున కూడా తాకరాదని బాబా ప్రకటించారు.

ఈ ఆదేశాలు అమలులో వున్న రోజుల్లోనే మెహెరాజాద్ స్త్రీ మండలిలో నేను, నాతో పాటు మరో ముగ్గురం బాబాతో కల్సి రైలులో ప్రయాణిస్తున్నాం.

పురుషమండలివారు అదే రైలులో మరో బోగిలో వున్నారు.

ఐతే ఏమయిందంటే, రైలు ఏదో స్టేషన్‌లో ఆగినప్పుడు పురుషమండలివారికి ఫలానా విషయం చెప్పి, రైలు కదిలే లోగా వెంటనే తిరిగి మా బోగిలోకి వచ్చేయాలని బాబా నన్ను ఆదేశించారు.

నేను అలాగే స్టేషన్‌లో రైలు ఆగినప్పుడు నేను గభాలున దిగి పురుషమండలివారున్న బోగి దగ్గరకి వెళ్ళబోతే, రైల్వే ఫ్లాట్‌ఫాంపై కొన్ని వందల, వేల మంది అన్నట్లు మగవారున్నారు.

అంతమంది మగవారి మధ్య నుంచి, ఎవరినీ తగలకుండా వెళ్ళడమనేది అసాధ్యం.

ఐనా కూడా నేను బాగా వంగి, నాకు చేతనయినంత చిన్నదాన్ని అయ్యేలాగా బాగా వంగి వడివడిగా **బాబా-బాబా** అంటూ బాబా నామం తలుచుకుంటూ





పురుషమండలివారున్న బోగి దగ్గరకెళ్ళి, బాబా చెప్పమన్న విషయాన్నంతా చెప్పేసి, తిరిగి మా బోగిలోకి వచ్చేశాను. ఆ తర్వాత, జరిగినదంతా బాబాతో చెప్పాను.

బాబా చాలా సంతోషించారు.

బాబా ఇచ్చిన ఆదేశాలను తు.చ. తప్పక పాటించడమే విధేయత.

ఆ సంపూర్ణ విధేయతను, ప్రేమను బాబా బాగా ఇష్టపడతారని, రానో అన్నారు.

## భోగ భాగ్యాలకు దూరంగా

అమెరికా వంటి సంపన్న దేశంలో న్యూయార్క్ మహానగరంలో ఎన్నో భోగ భాగ్యాలను సిరి సంపదలను వదలి, మెహెరాబాద్ - మెహెరాజాద్ వంటి గడ్డ పల్లెటూర్లో నిరాడంబరతకే నిర్వచనంగా వుండే బాబా మండలితో కల్సి ఎలా ఉండగల్గారు అని ఎవరైనా ఆమెని అడిగితే, నిజమేనని ఒక చిరునవ్వు నవ్వి, నేను ఇండియాలో బాబా మండలితో కల్సి వుండాలని నిర్ణయించుకున్నాక, న్యూయార్క్ నుంచి నేరుగా ఆనాడు బాబావారి ఆశ్రమం వున్న నాసిక్‌కు వచ్చానన్నారు.

ఆ రోజుల్లో (1930వ దశకం) బాబా నాసిక్‌లో ఆశ్రమం నిర్వహిస్తున్నారు. నాసిక్ ఆశ్రమంలో మంచి సదుపాయాలే బాబా మాకు కల్పించారు. మా దేశంలో ఎలాగుండేదో దాదాపుగా అదే స్థాయిలో ఆశ్రమంలో మాకు తగిన సౌకర్యాలు బాబా కల్పించారు.

ఐతే బాబా మరోమాట కూడా చెప్పారు.

ఈ సౌకర్యాలు ఒక్కొక్కటి క్రమేణా తీసేస్తానన్నారు.

నా విషయంలో సరిగ్గా అదే జరిగింది.

ఆనాడు నాకు ఒక మంచి ఎత్తైన మంచం - మెత్తని పరుపు కేటాయించారు.

అలాగే మరి ఇతర ఫర్నిచర్ కూడా కేటాయించారు.

ఆ రోజుల్లో మాతోపాటు అమెరికా నుంచి వచ్చిన కిట్టీ, నోరినా, ఇలా అందరకూ మా దేశంలో మా ఇళ్ళల్లో మా గదులు ఎలా వుండేదో దాదాపుగా అంతే మాదిరిగా వుండేలా తగిన సౌకర్యాలిక్కడ కల్పించారు.

ఐతే, బాబా క్రమేణా స్థానిక కట్టుబాట్లకు, అలవాట్లకు, సౌకర్యాలకు సర్దుకుపోయే అలవాటు చేశారని, భగవంతుని ఆవాసంలో భోగభాగ్యాలు తృణప్రాయమని మేం అర్థం చేసుకునేలా చేశారని రానో అన్నారు.

1930-40 మధ్య కాలంలో బాబా మండలివారందరితో కల్సి రానో బ్లూబస్ యాత్రలో పాల్గొన్నారు. ఆ పర్యటన గతుకుల రోడ్లపై ప్రయాణం, సరైన తిండి దొరకక చాలా కష్టమే పడ్డానని, కొన్నిసార్లు గొప్ప కోపం కూడా వచ్చేదని చెప్పారు. ఈ విషయమే ప్రస్తావిస్తూ, ఆ పర్యటనలో నాకప్పగించిన పనేమంటే బాబా స్త్రీ మండలికి చెందిన బ్యాగులు గట్రా తీసుకుని, బస్ టాపుపై బధ్రంగా వుంచే ఏర్పాటు చేయడం. ఐతే, ఈ

స్త్రీలు కొందరు ఎంతసేపటికీ సిద్ధం కాక, ఆలస్యంగా వారి బ్యాగులు ఇస్తుంటే నాకు చిర్రెత్తేదంటారామె.

ఇలాంటి విషయాల్లో నాకెప్పుడైనా కోపం వచ్చినప్పుడు, సర్దుకుపోవాలి. ఎందుకు కోప్పడతావ్ అని బాబా హెచ్చరించేవారు.

Why are you getting angry? అని బాబా చిరునవ్వులు చిందించేవారు.

బాబా ఇచ్చిన పెద్ద పెద్ద ఆజ్ఞలను శిరసావహించడం ఎంతో సులభం కానీ, ఇలాంటి చిన్న చిన్న చిరాకులు నుండి తప్పించుకోవడమే చాలా కష్టమయ్యేదని ధర్మసూక్ష్మంగా ఆమె నవ్వుతూ చెప్పింది.

చిత్రకారిణిగా ఆమె బాబా చిత్రాలు గీచింది.

బాబా భగవద్వచనంలో మనకు కనిపించే చార్టులు ఆమెనే గీచారు.

ఆమె చిత్రలేఖనంలో ప్రత్యేక కోర్సు చేశింది.

ఇంటీరియర్ డిజైనింగ్‌లో ప్రత్యేక శిక్షణ పొందింది.

ఆ తర్వాత ఆయిల్ పెయింటింగ్స్‌పై కూడా తర్ఫీదు పొంది ఆర్టిస్టుగా ఒక ప్రైవేటు కంపెనీలో కొంతకాలం పనిచేసింది.

తనకు బాబా చిత్రాలు గీయడంలో కూడా మెహెర్‌బాబానే సహాయంచేశాడని, అందువల్లనే అవి అంత బాగా వచ్చాయని ఆమె వినమ్రంగా చెప్తారు.

మెహెర్‌బాబా పోర్ట్రైట్ చిత్రం గీయడం చాలా కష్టమైన పని.

బాబా తన ముఖ కవళికలు తరచు మార్చేసేవారు.

పట్టుమని పది నిముషాలు ఆయన ఒక దిశలో చిత్రం కోసం ఫోజుపెట్టించడం చాలా కష్టం.

ఈ విషయంలో ఏ చిత్రకారునికైనా చాలా కష్టమేనని ఆమె అన్నారు.

గాడ్ స్పీక్స్‌లో తను గీచిన చార్టుల గురించి వివరిస్తూ, బాబా ప్రేమికురాలైన ఐవీ.డ్యూస్, భగవద్వచనంలో ప్రస్తుతం మనం చూస్తున్న చార్టులు నేను గీస్తే బాగుంటుందని సలహా ఇచ్చింది.

1956లో ఇండియాలోనే ఏదో ప్రాంతంలో బాబా పర్యటనలో ఉన్నప్పుడు, తీరిక సమయంలో చిత్తు ప్రతిలా ఆ చార్టులు గీసి బాబాకు చూపించాను.

ఆపై బాబా మరికొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా, ఆ చిత్రంలో భగవదన్వేషకుల దుస్తుల్లో చొక్కా రంగు లేత ఆకుపచ్చలో వుంచమని, పంట్లాంకు రాగి ఎరుపు రంగు వాడమని బాబా ప్రత్యేక సూచన చేశారు. చార్టులో వాడిన పేర్లు, శీర్షికలు– హెడ్‌లైన్‌లు మెహెర్‌బాబానే స్వయంగా సూచించారు. 1937లో నేను తొలిసారిగా నాసిక్‌కు వచ్చినప్పుడు ఇక నా చిత్రలేఖనం అటకెక్కిందని భావించాను.

కానీ ఒక సందర్భంలో బాబానే నన్ను పిలిచి ఒక చార్టు గీయమని సూచించారు.





ఆ చార్టు బాబా రాసిన రహస్య గ్రంథంలో వుంది.

అలా నా ప్రవృత్తి మూలన పడకుండా బాబా కనుసన్నల్లో కొనసాగింది.

బాబా సమక్షంలో మాకు క్షణం తీరుబడి వుండేది కాదు.

మాకు కచ్చితమైన టైం టేబుల్ బాబా ఇచ్చేవారు.

ఈ టైం టేబుల్ ఇలా వుండగానే బాబా తన సందేశాలు ఇచ్చేటప్పుడు ప్రత్యేకంగా హజరయ్యే వాళ్ళం. నాసిక్ ఆశ్రమం రోజుల్లో (1937 ప్రాంతం) జీన్ ఆడ్రిల్, నాడిన్, మాల్కోమ్ ఇలా పలువురు బాబా సందేశాలను నోట్‌బుక్‌లో రాసుకునేవారు.

ఐతే, When I talk you must look at me and listen నేను మాట్లాడేటప్పుడు నాకేసి చూస్తూ, శ్రద్ధగా వినమనేవారు. అందుకనే కామోసు ఆనాటి అవతారుని సందేశాలు చాలా తక్కువగా లభిస్తున్నాయి. 1937లో మేం నాసిక్‌కు వచ్చినప్పుడు భగవదైక్యం, మోక్షం పొందాలి, ఇలాంటి ఉన్నత ఆధ్యాత్మిక ఆలోచనలు నాలో ఏమీలేవు. ఆనాడు నాకు ఆధ్యాత్మిక జ్ఞానం కూడా తక్కువే. సద్గురువులు అంటే ఎవరో కూడా నాకు ఆనాడు తెలియదు. ఆధ్యాత్మిక గ్రంధాలు ఏమీ చదవ లేదు. నాకు ఆ రోజుల్లో మెహెర్‌బాబాను అనుసరించాలన్నది ఒక్కటే ప్రధాన ధ్యేయంగా ఉండేది. అదే భావన ఈనాటికీ (1980 ప్రాంతం) వుంది. నా జీవితం అవతారునికే అంకితం. నేటికీ నా హృదయాంతరాళంలో ఇదే వినిపిస్తుంది. ఆనాడు నాసిక్ ఆశ్రమంలో బాబాతో శాశ్వతంగా వుండిపోవాలనేమీ రాలేదు. నాసిక్ ఆశ్రమం అంటే చాలా primitive గా వుంటుందనుకున్నాం. కానీ, అలా లేకుండా మాకెంతో అనుకూలంగా వుండింది.

ఐతే క్రమేణా నిరాడంబర జీవితం గడపడానికి అలవాటు పడిపోయాం.

బాబాతో నిరాడంబర జీవితం గడపడం నిరాడంబరతకే నిర్వచనంలా వుంటుంది.

బాబా మండలితో ఉండటం మా అదృష్టం. మండలిలో చేరినప్పటికీ అంతక్రితం రోజుల్నీ బేరీజు వేసుకుంటే బాబా గురించి ఏమి అర్థమయింది? అంటే ...things that were vital to me those days and for which I argued, seemed so unimportant to me later. I learned one thing.. why get involved in matters which are not terribly important or your concern.

మీరందరూ బాబాకు చాలా దగ్గరగా వుండి ఆయన సందేశాలు ఆలకించి, ఆయన్ని ప్రేమించి సేవ చేసుకున్నారు. ఐతే, ఆ భాగ్యంలేని నేటి తరంలో మా లాంటివారి విషయంలో మీరేం చెబుతారంటే – They should do things that Baba would wnat them to do and not do what Baba would not want them to do.

బాబా సందేశాలను త.చ తప్పక అనుసరించడానికి ప్రయత్నించడమే మనం చేయవలిసింది. ఇక ఎవరికి వారే వారే స్థితిలో వున్నారో వారు ప్రశ్నించుకోవాలి.

ఇక ఆ మేర దొరికే జవాబు వ్యక్తిగతం.

# మీ రచనలు పంపండి

మంచి రచనలు పంపండి. మీ రచనలు ఆంగ్లానువాదాలయితే ఆంగ్ల ప్రతిని కూడా దయచేసి జతపరచండి. ప్రచురణకు వీలుకాని రచనలు త్రిప్పిపంపడం కష్టమని గమనించగలరు. మీ జిల్లా లేదా మీ సెంటర్‌కు సంబంధించిన సమాచారం తెలియజేసే మెహెర్‌బాబా విలేఖరిగా పనిచేసేందుకు అంగీకారమైతే మా మొబైల్ నంబరు – 995–955–3218కు తక్షణం తెలియజేయండి. ముఖ్యంగా మెహెర్‌బాబా ప్రవచనములు,(DISCOURSES), భగవద్వచనం (GOD SPEAKS) గ్రంథంలోని అంశాలు సులభ వ్యావహారిక అనువాదాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నామని సవినయంగా తెలియజేసుకుంటున్నాము. –మరిన్ని వివరాలకు పై మొబైల్‌లో సంప్రదించగలరు.

**–సంపాదకుడు.**

# సర్వోన్నతుని సర్వజ్ఞత



మెహెర్‌బాబాతో పలువురి బాబా ప్రేమికుల అనుభవాలను సేకరించి, సంకలనం చేసి, నూరు పేజీల పుస్తకంగా ప్రచురించారు శ్రీమతి పి. ఆర్. లక్ష్మి మెహెర్, మరియు శ్రీ టి.వి.సుబ్బారావు, హైదరాబాద్.

సర్వోన్నతుడైన అవతార్ మెహెర్‌బాబా సర్వజ్ఞత తెలియజేనే మొత్తం 41 కథనాలు చక్కగా ఆసక్తికరంగా, చదివించేవిగా వున్నాయి. ఒక్కొక్క అంశానికి రెండు మూడు పేజీలు చొప్పున కేటాయించారు. ఐతే, ఈ కథనాల మూలం ఏ గ్రంథం నుండి సేకరించారో రచయితలు తెలియజేసి వుంటే ఇంకా బాగుండేది.

బాబా ప్రార్థనలు, నా వాంఛితములతో అందంగా ప్రచురించన ఈ పుస్తకాన్ని ఇటీవల శ్రీమతి రాజేంద్ర మెహెర్, హైదరాబాద్ వారింట్లో జరిగిన ఒక ప్రేమిక సహవాస్‌లో ప్రేమకానుకగా అందరికీ అందజేశారు. మరింత సమాచారం కోసం శ్రీ రాజేంద్ర మెహెర్, హైదరాబాద్ (98490 46848)ను సంప్రదించగలరు.





# మరో క్రొత్త పుస్తకం



మెహెర్‌బాబా మాస పత్రిక తరఫున **'మెహెర్‌బాబాతో కేశవ నారాయణ్ నిగం'** అనే పుస్తకాన్ని త్వరలో ప్రచురించి బాబా ప్రేమిక పాఠకులందరికీ అందజేసే ప్రయత్నం చేస్తున్నాం. కేశవ్ నారాయణ్ నిగం, హమీర్‌పూర్ జిల్లావాసి. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు **My Life Story with Avatar Meher Baba** అనే గ్రంథాన్ని ఇంగ్లీషులో స్వీయ రచన చేశారాయన. ఈ గ్రంథంలోని అనేక ప్రధానాంశాలను తెలుగులో అనువదించి మెహెర్‌బాబా మాసపత్రికలో 2010 ఆగస్టు నుండి 2011 మార్చి దాకా, 8 నెలలు ధారావాహిక సీరియల్‌గా ప్రచురించాం. అవతారుడు మెచ్చిన కేశవ్‌జీ గురించి బాబా ప్రేమికులందరూ తప్పక తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. త్వరలో ఈ ప్రచురణ అందుబాటులోకి రానుంది. అందాకా వేచి చూద్దాం.

# ఆంథోలు

ఫిబ్రవరి 25న అవతార్ మెహెర్‌బాబా 118 వ జన్మదినోత్సవాన్ని మెదక్‌జిల్లా ఆంథోలులో ఘనంగా జరుపుకున్నట్లు రిటైర్డు హెడ్మాష్టరు శ్రీ వెంకటేశ్వర్లు తెలిపారు. అదే రోజున సాయంత్రం పురవీధులలో బాబా చిత్రపటాన్ని ఊరేగింపుగా బాబా నామ సంకీర్తన చేశామని ఆయన తెలిపారు.

# ఖమ్మం గోల్డెన్ జూబ్లీ

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటరు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు, అంతర్జాతీయ ప్రేమిక సహవాస్ 10.08.2012 నుండి 12.08.2012 వరకు నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆర్. రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనగోరు సాంస్కృతిక, పాటలు పాడు బృందములు తమ ప్రతిపాదనలను కేరాఫ్ హౌస్.నెం. 10–1–17, మామిళ్ళ గూడెం, ఖమ్మం–507 001 (98486 07718) త్వరలో పంపించవల్సిందిగా ఆయన కోరుతున్నారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

1928 అక్టోబరు 9వ తేదీ రాత్రి సంగతి.

అందరి భోజనాలయినాయి. రోజూలా, ఆవేళ కూడా బాబావారికి అందరూ ఆరతి పట్టారు.

నిద్రకి వేళాయేరా అంటూ ఎవరి గూటివారు వెడుతున్నారు.

ఇంతలో బాబావారు కబురు పెట్టారు.

ప్రేమాశ్రమం పిల్లల్ని తమ మంజిల్‌కి తీసుకురమ్మని.

ఈ పిలుపుకోసమే ఎదురు చూస్తున్నారీ చిన్నారులు.

మంజిల్‌కి వచ్చి చాలా రోజులయింది.

మరి అందుకనే, పిలుపు అందగానే బిర బిర మంటూ వచ్చారు.

వాళ్ళ మొహాల్లో ఎక్కడలేని ఆనందం కన్పిస్తోంది.

బాబావారి నగుమోము దేదీప్యమానంగా వెలుగుతోంది.

ఈ అవతారకాలపు గోపికలు మనసులోమాట చెప్పాయి.

'బాబా! మీకు మా నమ:సుమాంజలి అర్పించాలని వుందన్నారు.

అంజలి ఘటిస్తామన్నారు.

భక్తుడి కోరిక ప్రభువు ఎప్పుడూ కాదనడు కదా.

అందులోనూ ప్రేమమూర్తి చిన్నారుల కోర్కెని ఎప్పుడైనా కాదన్నాడు కనుక.

బాబావారు తమ అంగీకారం తెల్పడంతో, ప్రేమాశ్రమం పిల్లలు వరుసలో బాబావారి ఆసనం దగ్గరకి వచ్చారు.

ప్రియతముడికి నమస్కరించారు.

కొంతమంది పిల్లలు నడుం వంచి, సలామ్ చెప్పారు.

వాళ్ళు మహమ్మదీయులు.

మరి పెద్దలముందు నడుం వంచి తలపైకి ఎత్తకుండా సలామ్ (నమస్కారం) చెప్పడం వాళ్ళ ఆచారం.

బాబాకి నమస్కరించాక, అందరూ బాబావారికి దగ్గరగా చతికిలబడ్డారు.





దత్తు అయితే బాబావారి మోకాళ్ళపై తలపెట్టి అలవోకగా ప్రభుని చూస్తున్నాడు.

వసంతుడు అయితే మరీని, రెప్పవాల్చకుండా బాబానే చూస్తున్నాడు.

కళ్ళు అటూ ఇటూ త్రిప్పటంలేదు సరికదా, నా దేముడిని ఎంతగా చూసినా, ఎంత సేపు చూసినా తనివి తీరదు అనుకొన్నాడేమో మరి! రెప్పవేయడంలేదు.

ఏం ఏకాగ్రత! మాటల్లో చెప్పలేము.

కళింగడ్ ఇంకో పిచ్చిమా లోకం.

బాబావారి ప్రక్కనే కూర్చొంటూనే నిద్రలోకి జారాడు.

బాబావారు వాడిని కాసేపు ఆట పట్టించారు.

చేతి రుమాలుని వాడి ముఖంపై అటూ ఇటూ వూపారు.

రుమాలు అంచులు ముక్కుకి తగిలాయి.

ఇప్పుడేమయిందీ అంటూ భారంగా కళ్ళు తెరిచాడు.

నిద్ర మత్తు కదా మరి!

'గాభరా పడకురా చిన్నా. నిన్నేమీ అననురా' అని భరోసా చెప్పకనే చెప్పారు.

బాబా వీడొక్కడే కాదు ప్రపంచంలో అందరూ నిద్రమత్తుకి బానిసలేనన్నారు.

అందుకనే మెళుకువచ్చాక కళ్ళు ఒక్కసారి తెరవలేరు ఎవ్వరూ. కళ్ళ రెప్పలు నెమ్మదిగా విచ్చుకొంటాయి అన్నారు.

అబ్బా! అప్పుడే నిద్ర లేవాలా అన్న ధోరణి సహజమన్నారు.

నేను సర్వాంతర్యామినే అయినా మెళ్ళుకవ వస్తున్నప్పుడు నా సంగతీ ఇంతేనన్నారు.

నాకు విశ్రాంతి అయినా, నిద్ర అయినా రెండున్నర గంటలు చాలన్నారు.

'ఇంత తక్కువసేపు నిద్ర పోతారా బాబా! అని పిల్లలు మనస్సులో అనుకోవటం, వాళ్ళ ధర్మసందేహం బాబావారు తీర్చడం ఏక కాలంలో జరిగాయి.

ఏమాటకి ఆ మాట చెప్పాలి.

నేను నిద్రపోను.

ఇక్కడ మీకు ఎదురుగా కళ్ళుమూసుకొని కనిపిస్తే, బాబావారు నిద్రపోతున్నారు, చప్పుడు చేయకూడదని మీరనుకొంటారు.

కళ్ళుమూసుకున్నంత మాత్రాన నిద్రపోతున్నట్లు కాదు.

నా శరీరం ఇక్కడ మీ ఎదురుగా వున్నా నేను ఎక్కడెక్కడికో వెళ్ళి పనిచేస్తాను.

ఎలా వెడతాను అంటే శరీరకంగా కాదు.

ఈ ప్రయాణం మనో ప్రపంచంలో జరుగుతుంది.

అది అంతా నా విశ్వకార్యక్రమం.

రెండున్నర గంటల విశ్రాంతి సరిపోతుందని ఇప్పుడే కదా చెప్పాను.

రెండున్నర గంటల నిద్ర నాకు చాలు అన్నాను కదా.

నేనీ రెండున్నర గంటల కాలంలో నిద్రపోను.

ఇదిగో ఈ విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తాను.

అలా మరో ప్రపంచంలోకి వెళ్ళాక, మళ్ళా ఇలా మీ మధ్య కూర్చోవాలంటే అరగంట పడుతుంది.

రామకృష్ణ పరమహంస కూడా అంతే.

పూర్తి బాహ్య చైతన్యం పొందడానికి అరగంట పట్టేదాయనకి.

ఇంకోమాట చెప్పనా!

సద్గురువు కునుకు తీయదు.

విశ్వ కార్యక్రమం చేస్తుంటే, అలసట వల్ల కళ్ళు భారమవుతాయి.

మంచి నిద్రపోయాక కళ్ళు తెరవటం కష్టం కదా,

అలాగే విశ్వ కార్యక్రమం నిర్వహించాక సద్గురువుకి కూడా కళ్ళు ఓ పట్టాన తెరిపిన పడవు.

షిర్డీసాయి నాధుడు సద్గురువు కదా.

మరి ఆయనకీ ఈ కష్టం తప్పలేదు.

శిష్యులు ఎదురుగా కూర్చొనివుండేవారు.

ఆయన నిద్రలోకి కళ్ళుమూసుకునేవాడు. తన వంతు విశ్వ కార్యక్రమం చేసేవాడు. ఆ ప్రపంచంలో నుంచి ఈ లోకంలోకి రావాలి కదా! ఈ పని ఓ మసలాయన చేసేవాడు. సాయి దగ్గర ఎన్నో ఏళ్ళుగా వుంటున్నాడాయన. అందువల్ల సాయి అలవాటు బాగా తెలుసు. ఇంతకీ ఆ మహానుభావుడు ఏం చేసేవాడు అంటే హుక్కా గొట్టాని సాయినాధుని నోట్లో పెట్టేవాడు. ఆ గొట్టం వేడికీ, పొగాకు ఘాటుకీ సాయి మనుష్యుల్లో పడేవాడు.

అలా అని హుక్కా నోట్లో పెట్టగానే కళ్ళు తెరిచేవాడని కాదు. విశ్వ కార్యక్రమ విధి నుంచి బయటకి రావటానికి సాయికి కూడా చాలాసేపే పట్టేది, అని బాబావారు ప్రేమాశ్రపు గోపికలకి అర్ధమయ్యేలా వివరించి చెప్పారు.

బాబాజాన్ విషయంలోనూ ఇంతే జరిగేదన్నారు.

పూర్తిగా మెలుకువ రావటానికి గంట పట్టేది ఆ తల్లికి అన్నారు.





ఆమెకి విశ్రాంతి సమయం తెల్లవారగట్ల నాలుగు గంటలు. నిద్రలోకి జారుకోవాలన్నా అదే ముహూర్తం. ఉదయం తొమ్మిది వరకూ లేచేదికాదు. ఒక్కోసారి లేచేసరికి పది అయ్యేది. నిద్రపోతోంది బాబాజాన్ అని అందరూ అనుకొనేవారు. ఆ తల్లి నిద్రపోయిందెక్కడ.? విశ్వ కార్యక్రమంలో తన పాత్ర నిర్వహించేది. సద్గురువులు అందరూ ఇంతే అని బాబావారు పేర్కొన్నారు.

ఇలా నిద్ర కథ చెప్పిన మర్నాడు పిల్లలకి ఇంకో మంత్రోపదేశం చేశారు. అది జీవన్ముక్తులని చేసే మార్గం. 'నన్ను ప్రేమించండి. మిమ్మల్ని జీవన్ముక్తులని చేస్తానని' భరోసా పలికారు. ఈ మాటలకి అర్ధాలేమి మెహెరేశా! అనుకొంటున్నారా. అయితే వినండి, ఈ యుగపు గోపికలు ప్రేమాధికతో బాబావారిని ముగ్ధులని చేస్తే వాళ్ళ అంతరాత్మకి దివ్యదృష్టిని ప్రసాదిస్తారు బాబా. భగవత్ సాక్షాత్కారంతో తరింపచేస్తారు. ఈ శివాత్మలకి భగవధ్యానం తప్ప మరో బరువు బాధ్యత నప్పగించరు. ప్రతి అవతార కాలంలో 48 మంది శివాత్మలు వుంటారు. పరమాత్మ చింతన తప్ప మరేమీ పట్టని అదృష్టవంతులు వీరు, అని బాబావారు ఒకసారి శెలవిచ్చారు.

బాబావారు ఉపవాస దీక్ష పట్టి అక్టోబరు 10వ తేదీ నాటికి సరిగ్గా 31 రోజులు అయ్యింది. మళ్ళీ టేబుల్ గదిలోకి అడుగు పెట్టారు. దీన్ని మెహెరాబాద్ నుంచి టోకాకి తీసుకువచ్చిన సంగతి బాబావారి 'మంజిల్'లో ఓ ప్రక్కగా వుంచిన సంగతీ పాఠకులకి గుర్తుంది కదా! టేబుల్ గదిలో బాబావారికో ఉచితాసనం వుంది. దానిపై కూర్చొన్నారు బాబా. రేపటి నుంచి ఇక్కడే వుంటాను. ఇక్కడి నుంచి కదలనని స్పష్టం చేశారు.

ఈ మాట విష్ణుకి చెప్పారు. అన్నట్లుగా 11వ తేదీ నుంచి 12 రోజుల పాటు బాబావారు ఎక్కడికీ కదలలేదు. ప్రేమాశ్రమం పిల్లలతోనే గడిపారు. తాము ఏమీ తినటంలేదు. ఉపవాసంకదా ఐనా సరే ఓపికగా, ప్రేమగా ప్రేమాశ్రమం పిల్లలకి భోజనం పెట్టేవారు. బాబావారి దృష్టి అంతా పిల్లలపైనే. మండలివారెవరైనావచ్చి ఆశ్రమం సంగతి చెప్పబోయేరనుకోండి కసిరినంత పనిచేసేవారు. మీ ఇష్టం వచ్చినట్లు చేయండి అని వాళ్ళ నోటికి తాళ్ళం వేసేవారు.

తెరవబడింది దివ్య మధుశాల. పిలుస్తోంది ఈదులాడమని ప్రేమామృతంలో ప్రేమాశ్రమం పిల్లలపైనే బాబా దృష్టి అంతా అని చెప్పుకొన్నాము కదా. వాళ్ళ పట్ల ఆయన తీసుకొంటున్న శ్రద్ధ ఇంతా అంతా కాదు. మాటల్లో చెప్పలేము. ఇందువల్ల బాబావారు అలసిపోతున్నారు బాగా. రాత్రిళ్ళు ఎప్పుడోకాని నడుం వాల్చడం లేదు కాసేపైనా. ధ్యానం ఎలా చేయాలో, ఏ భంగిమలో కూర్చొంటే మంచిదో బాబావారు చెప్పారు పిల్లలకి. మనవాళ్ళు చెప్పినట్లు చేస్తున్నారా లేదా అని ఓ కంట కనిపెట్టేవారు. వాళ్ళు చెప్పిన ప్రకారం చేయకపోతే, అలా కాదు, ఇలా చేయండి అనేవారు. ధ్యానానికి ఎలా కూర్చొంటే మంచిదో, ధ్యానం ఎలా చేయాలో మళ్ళీ మళ్ళీ ఓపికగా చెప్పేవారు.

అస్తమానం ధ్యానం చేయమనలేదు బాబా. కాసేపు ఆడుకోవాలి. ఇంకాసేపు చదువుకోవాలి. అంటే ధ్యానం ధ్యాసలో పడి ఇతర విషయాలని అశ్రద్ధ చేయకూడదు. మధ్యాహ్నం కాస్తంత విశ్రాంతి తీసుకోవాలి. ఈ సూక్తి మంచిదే. బాబావారి మాటల్ని పిల్లలు ఆచరణలో పెడుతున్నారు. ఆ దేవ దేముడు వాళ్ళలో ఒక్కడయ్యారు. ఆడుకొంటున్నా, చదువు కొంటున్నా వాళ్ళని వెన్నంటి వుంటున్నారు. మధ్యాహ్నం విశ్రమ సమయంలో పిల్లల్ని తమ దగ్గరే కూర్చోమని పాటలు వింటున్నారు. ఈ పాటలు ఎక్కడవనా సందేహం. గ్రామ్ ఫోను వుంది కదా. రికార్డులు వేస్తే, అది గిరగిర తిరుగుతూ కమ్మటి పాటలు వినిపిస్తోంది. పిల్లలు కూడా గొంతువిప్పి పాడుతున్నారు. అప్పుడప్పుడు మరాఠీ పాట అయినా, ఉర్దూ ఘజల్ అయినా బాబావారికి ఒక్కటే, ఆనందంగా వినేవారు. శహభాష్ చెప్పేవారు. ఆ మెప్పుకోలుకి పాడిన కుర్రాడి మొహం ఒక్కసారి వెలిగేది. మనస్సు ఆనందంతో గెంతులు వేసేది. రాత్రి ఎనిమిది కొట్టాక మెహెరాశ్రమం పిల్లలు, పురుష మండలివారు మంజిల్‌కి రావచ్చు. బాబావారి సమక్షంలో కూర్చోవచ్చు. ఈ అదృష్టం కేవలం ఓ అరగంటసేపే సుమా! సరిగ్గా అరగంట కాగానే వారందరూ మంజిల్ నుంచి నిష్క్రమించాల్సిందే. ఇది శివాజ్ఞ. ధిక్కార ప్రసక్తి లేదు. ఈ సాయంకాలం గోష్ఠి రోజూ జరిగింది. ఎన్నో కొత్త సంగతుల్ని, ఆధ్యాత్మిక మర్మాలని బాబావారు శెలవిచ్చేవారు. అక్టోబరు 11 నాటి గోష్ఠిలో ఉవాచ – ప్రేమ మార్గం గురించి. ప్రేమ విశిష్టమైనదన్నారు. సద్గురువుల దివ్య కానుక ప్రేమ అని అభివర్ణించారు. కేవలం సద్గురువులే ఈ వరాన్ని ప్రసాదించగలరు ఇది ఇంకెవరి తరం కాదని స్పష్టం చేశారు. ఒకసారి ఈ ప్రేమ కానుక మీ సొత్తు అయితే, ఎవరూ దాన్ని లాక్కోలేరన్నారు. యావత్తు మానవాళి చేతిలో చేయివేసి, నడుం బిగించి పెనుగులాడినా సరే ఫలితం శూన్యం అన్నారు.

ఈ సంగతిని బాబావారు ఎవరికి చెప్పారో తెలుసా. ప్రేమాశ్రమం పిల్లలకి చెప్పారు. దైవీ ప్రేమామృత వాహినిలో మునిగి తేలుతున్నది ప్రేమాశ్రమం పిల్లలే కదా. వాళ్ళకి దొరికిన అదృష్టాన్ని పదే పదే గుర్తుచేయాలి. లేని పక్షంలో వాళ్ళు తమ అదృష్టాన్ని మరిచిపోవచ్చు. బహుశా ఇందుకనే బాబావారావాళ ప్రేమాశ్రమం పిల్లలకి మరో సంగతి చెప్పారు. భగవంతుడిని ప్రేమించడమెలానో తెలుసుకో. ఇహ అప్పుడు ఇంకేమీ తంటా వుండదన్నారు. ప్రేమ మార్గానికి అలవాటు పడండి. కష్టాలు గట్టు ఎక్కుతాయన్నారు. ప్రేమ మార్గాన్ని చూపిస్తాను మీకు అన్నారు.

ఆలీ అక్బరు, రమాజీ, ఇంకో ఇద్దరు ముగ్గురు ఎప్పుడు ఏదో కష్టాల్లో వున్నట్లు కన్పిస్తారు. వాళ్ళు అలా ఎందుకు వుంటున్నారో చెప్పారు. వాళ్ళకి ప్రేమ వుంది. కానీ వాళ్ళకి దైవీ ప్రేమ పోకడ, ప్రేమ బాటలో నడవాల్సిన తీరు తెలీదు వాళ్ళకి. అందుకనే వాళ్ళలో అంత ఆరాటం.

**-సశేషం**





# మెహెర్‌బాబాతో కృష్ణ నాయర్



**ఆంగ్ల మూలం: TEARS OF JOY**

**శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్.**

**తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.**

## అమీరే అమీర్

అతని పేరు అమీర్ అమిన్ సయ్యద్. అహ్మద్‌నగర్ నుండి లాహోరుకు బాబా తనతో పాటు తీసుకొచ్చారు. అతని తల్లిదండ్రులు పాచి పని చేసుకుని బ్రతుకు వెళ్ళదీస్తుంటారు. అమీర్ అప్ప గారు బాబావారి స్త్రీ మండలికి సేవకురాలిగా వుంది. ఆమె తన తమ్ముడిని బాబా దగ్గర ఒప్పజెప్పి, జాగ్రత్తగా చూసుకోవల్సిందిగా బాబావారిని కోరింది.

దాంతో బాబా నన్ను ఆ అమీర్‌కు సేవకునిగా నియమించారు.

అమీర్ అంటే బాబాకు వల్లమాలిన ప్రేమ, అభిమానం ఉండేది. సాయంత్రం 5 గంటలయితే, అమీర్ కనుక అప్పుడు టైం ఉదయం 5 గంటలంటే బాబా ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా, అమీర్ చెప్పిందే కరెక్టు అని అంటారని, అతనికి బాబా ఇచ్చే ప్రాధాన్యత అంతటిదని కృష్ణనాయర్ అభిప్రాయం.

నేను ప్రతి శనివారం, ఆదివారం అమీర్‌ను తీసుకుని మా బంగళా నుండి ఆరు మైళ్ళ దూరంలో వున్న సినిమా హాలుకు అతనికి సినిమా చూపించడానికి తీసుకెళ్ళాలి. టిక్కెట్‌కొని అతడిని సినిమాహాలులో కూర్చోబెట్టి, అతను సినిమా చూసి బయటకువచ్చే దాకా కాపలా వుండాలి. అంతేకాని, నేను సినిమా చూడరాదు.

ఒకసారి ఏమయ్యిందంటే, సినిమా చూసి ఇంటికి తిరిగి వస్తున్నాం.

అలా వస్తుంటే, ఆ దారినే పోతున్న ఒక ట్రక్కు దుమ్ము లేపుతూ పోయింది.

ఆ దుమ్ము అమీర్ ఒంటిపై పడి అతని తెల్లని దుస్తులు మైలపడ్డాయి.

దాంతో అతను నాపై కోపంతో ఊగిపోయాడు.

నాపై గట్టిగా అరిచాడు.

ఈ మట్టి దారి వెంబడి నన్నెందుకు తీసుకువెళ్తున్నావని నాపై కోపానికి వచ్చాడు. మన బంగళాకు వెళ్ళాలంటే ఉన్న రోడ్లలో ఇదొక్కటే ప్రధానమైంది. ఈ రోడ్డు తప్పించి

మరో మార్గం లేదు, మరో మంచి రోడ్డంటూ లేదని నింపాదిగానే ఆతనితో చెప్పాను.

ఐనా అమీర్ నన్ను దూషిస్తూనే ఉన్నాడు.

అతిగా నోరు పారేసుకున్నాడు.

నాకూ ఓపిక నశించింది.

ఇక తిరగబడ్డాను.

ఏం కూస్తున్నావని నిలదీశాను.

నేను కనుక బాబా దగ్గర కాకుండా వేరే ఎక్కడయినా ఉన్నట్లయితే, నిన్ను ముక్కలు ముక్కలుగా చేసి మున్సిపాలిటీ చెత్తడబ్బాలో గిరవాటేసేవాడినన్నాను.
ఏమనుకుంటున్నావ్ నీ మతానికి? అని కేకలు వేశాను.

ఈ మట్టిదారి తప్పించి మరో రోడ్డులేదని చిలక్కి చెప్పినట్లు చెప్పాను.

నేను మాత్రం ఏంచేయగలను. అలా ట్రక్కు వచ్చినప్పుడు దుమ్ముపడకుండా నేనెలా ఆపగల్గుతాను. ఇది నా తప్పా? అని చివాట్లు పెట్టాను.

ఆ తర్వాత బంగళాకు వెళ్తూనే, అమీర్ నేరుగా బాబా గారి గది దగ్గరకెళ్ళి భోరుమన్నాడు. గట్టిగా గలగలా ఏడ్చేశాడు. నాపై చెప్పరాని మాటలన్నీ చెప్పాడు.
బాబా నా కోసం కబురు పంపారు.

అలాంటి దుమ్ము రోడ్డులో ఎందుకు తీసుకెళ్లావని, బాబా నన్ను నిలదీశారు.
నా అసహాయతను బాబాకు చెప్పి, ఇతగాడు నన్ను నడిరోడ్డుపైనే గట్టిగా తిట్టాడని చెప్పాను.

బాబా నామాటలు ఆలకించలేదు సరికదా, మొట్టమొదటి సారిగా నా చెంప చెళ్ళుమనిపించారు. అమీర్‌ను అక్కున తీసుకున్నారు.

ఆ తర్వాత అమీర్‌ను తన గదికి వెళ్ళమని చెప్పి, ఏమి ఆలోచిస్తున్నావని బాబా నన్ను ప్రశ్నించారు.

నా తప్పేమీ లేకపోయినా నీవు కూడా నన్నే తప్పుపట్టి, నా చెంపపై గట్టిగా కొట్టావని అన్నాను.

బాబా ఏమన్నారంటే – అందుకు కారణం వుంది. నీవు బ్రాహ్మణుడివి. అతను నిమ్న కులస్థుడు. అందుకే అతనంటే నీకు సదభిప్రాయం లేదు. నీలో అలాంటి దురాలోచన, దురాభిప్రాయాలు తొలగించడానికే నిన్ను అమీర్‌కు సేవకునిగా నియమించానని బాబా అన్నారు. నీలోని దురహంకార నిర్మూలనకు దోహదపడిన అమీర్‌కు నీవు కృతజ్ఞతలు చెప్పాలి. నీవు అతడ్ని అసహ్యించుకుంటావు. అగౌరవపరుస్తావు. ఆ భావాలేవీ అతనిలో లేవు. అందుకే అమీరే – అమీర్ (ధనవంతుడు) అని బాబా ఛలోక్తిగా అన్నారు. ఆ తర్వాత నన్ను ప్రేమగా దగ్గరగా తీసుకున్నారు. ఇకపై ఏమాత్రం ఆ విషయం ఆలోచించవద్దన్నారు. ఇదంతా నా దైవీ కార్యంలో ఒక భాగం అన్నారు.





అంతా మరచిపో అని గట్టి ఆలింగనం ఇచ్చారు బాబా.

నేటి సమాజంలో అంటరానితనం, కులనిర్మూలన జరిగిందంటే అనాడు అవతారుడు జరిపిన దైవీ కార్యక్రమం వల్లనే సుసాధ్యమైందని మనం భావించాలి.

# సమస్యాత్మకం – 11వ మైలురాయి

అది 1943వ సంవత్సరం.

నేను బాబాతో పాటు లాహోర్‌లో వున్నాను.

నేడు లాహోర్ పాకిస్థాన్‌లో వుందిగానీ, అప్పట్లో మనదేశంలో అంతర్భాగంగానే వుండేది. ఈ కథంతా కూడా ఇండియా – పాకిస్థాన్‌ల నడుమే నడుస్తుంది.

కాబట్టి ఈ అంశంలో అవతారుని ఆంతర్యం జాగ్రత్తగా పరిశీలించమని పాఠకులకు మనవి.

ఇంతకీ విషయం ఏమంటే, లాహోర్‌లో బాబా నివాసముంటున్న బంగళా దగ్గరకు ఒక నల్ల కుక్క తరచు వస్తుండేది. అది వచ్చినప్పుడల్లా బాబావారు కూడా అది తినడానికి ఏమైనా పెడుతుండేవారు.

ఉన్న ఫళంగా ఒకరోజున ఏమయిందీ, ఆ నల్లకుక్కకి పిచ్చెక్కింది.

బాబావారి బంగళాలోనే వుంటున్న మార్గెట్ అనే ఒక వ్యక్తిని కరిచింది.

దాంతో యాంటీ రాబిస్ ఇంజక్షన్లు – బొడ్డు చుట్టూతా 14 సార్లు ఇప్పించారు. ఆ రోజున నేను డ్యూటీ దిగి, విశ్రాంతి తీసుకుంటున్నాను.

బాబా నన్ను రమ్మనమని కబురుపంపారు.

నేను బాబా దగ్గరకి వెళ్ళేసరికి, ఆ మార్గెట్‌తో కల్సి బాబా బంగళా గుమ్మం బయట నిలబడి వున్నారు.

నల్లకుక్క కూడా అక్కడకు దగ్గర్లోనే వుంది.

బాబా నాకు ఆ కుక్కని చూపిస్తూ, దీన్ని తీసుకెళ్ళి దూరంగా ఎక్కడైనా వదిలేయ్ అని ఆదేశించారు.

ఒక్కక్షణం నాకూ భయమేసింది.

ఎందుకంటే ఈ కుక్క ఇప్పటికే మర్గెట్‌ను కరిచింది.

అసలుకే పిచ్చికుక్క.

దగ్గరకు వెళ్ళాలంటేనే భయంగావుంది.

ఇంతలో బాబా ఏమన్నారంటే ఈ కుక్కను ఇక్కడి నుండి 20 కి.మీ. దూరం తీసుకెళ్ళి వదిలి పెట్టమన్నారు. అంతదూరం నావల్ల సాధ్యం కాదు బాబా అంటూ, అసలుకే అది పిచ్చికుక్క అని అన్నాను.

తప్పదు – తీసుకెళ్ళాల్సిందే. అది నా ఆదేశం అన్నారు బాబా.

తిరిగి నేను అంతదూరం తీసుకెళ్ళడం కష్టమని బాబాకు విన్నవించుకున్నాను.

ఐతే, ఒ.కే. సరిగ్గా 11 మైళ్ళు తప్పక తీసుకెళ్ళాలి.

ఆ 11 మైళ్ళు కరెక్టుగా లెక్కపెట్టాలన్నారు.

అందులో మాట తప్పరాదనేసి, మరోమాట మాట్లాడేందుకు నాకు అవకాశం ఇవ్వకుండా బాబా తన గదిలోకి వెళ్ళిపోయారు.

ఆపై నా సైకిలు తీసుకున్నాను.

ఒక పొడవాటి తాడును, దానికి ఉచ్చు వేసి ఒక వెదురు కర్రకు కట్టి, అది కుక్క మెడలో పడేలా వేశాను.

నేను సైకిల్‌పై వెళ్తుంటే కుక్క నా వెనకాల దూరంగా వచ్చేలా ఏర్పాటు చేసుకున్నాను.

ఇలా సైకిల్‌పై చాలా దూరం వెళ్ళాను.

ఇది చాలా కష్టమైన పని అనిపించింది.

ముందుగా నా జేబులో 11 రాళ్ళుంచుకున్నాను.

ప్రతి మైలు దూరం దాటగానే ఒక రాయి చొప్పున సరిగ్గా 11 మైళ్ళ లెక్కపెట్టుకుంటూ 11 మైళ్ళు దాటాను.

ఇందుకోసం నాకు ఐదు గంటలు పట్టింది.

11వ మైలురాయి దగ్గర చిన్న నీటికుంట వుంది.

ఇక ఆ నల్ల పిచ్చి కుక్కని వదిలిపెట్టేసే ముందర

కుక్కని ఆ నీళ్ళకుంట దగ్గరకి దాహం తీర్చడానికి తీసుకెళ్ళాను.

ఆ కుక్క నీళ్ళు ముట్టీమట్టడంతోనే ప్రాణాలు వదిలేసింది.

ఇలా కుక్కను చంపాలనుకున్నప్పుడు లాహోర్ నుండి దాన్ని 11 మైళ్ళ దూరం తీసుకెళ్ళాలా అని నాలో నేనే విసుక్కున్నాను.

ఐదు గంటలు సైకిలు తొక్కీ – తొక్కీ బాగా అలసట వచ్చింది.

సైకిలు తొక్కడంతో పాటు ఆ పిచ్చెక్కిన కుక్కనూ నాకు దూరంగా, తిరిగి నన్ను కరవకుండా జాగ్రత్త పడాలేమో, నాకు బాగానే చికాకువేసింది.

కోపం వచ్చింది.

ఆ చచ్చిపోయిన శునకాన్ని అక్కడే వదిలేసి, తిరిగి నేను బంగళాకు చేరాను.

అప్పటికి మధ్యాహ్నం 2 గంటలవుతోంది.

నా రాకకోసం డా॥ నీలూ ఎదురుచూస్తున్నాడు.

బాబా నాకోసం ఎదురుచూస్తున్నారని, తక్షణం బాబా దగ్గరకెళ్ళమని, డా॥ నీలూ నాతో అన్నాడు. అప్పటికే బాబా పలుమార్లు ఆ పొడవాటి వరండాలో పచార్లు చేస్తున్నారు. నన్ను చూడగానే బాబా, ఆ కుక్కను వదిలిపెట్టావా? అని అడిగారు.

వదిలేశానుకానీ ఆ కుక్క చనిపోయిందని జరిగినదంతా బాబాకు చెప్పాను.





బాబా చాలా సంతోషించారు.

11 మైళ్ళు కచ్చితంగా వెళ్ళావు కదా అని తిరిగి ప్రశ్నించారు బాబా.

వెళ్ళానని చెప్పాను.

11 మైళ్ళు వెళ్ళినట్లు రాళ్ళతో లెక్కపెట్టావు కదా? అని తిరిగి అడిగారు. అవునని జవాబిచ్చాను.

బాబా చాలా సంతోషించాను.

చాలా మంచిపని చేశానని కితాబిచ్చారు.

వెళ్ళి భోజనం చేసి, రెస్టు తీసుకోమని ప్రేమగా చెప్పారు.

ఐతే, అలా పదకొండు మైళ్ళు ఎందుకు తీసుకువెళ్ళమన్నావు బాబా?

ఏమిటీ మతలబు అని బాబాను అడిగాను.

బాబా ఒక చిరునవ్వు నవ్వి

వెళ్ళిపోరా! భడవాయి – అన్నట్లు నాకేసి చూశారు.

ఐతే – నేను వెంటనే అక్కడ్నుంచి కదల్లేదు.

నవ్వుతూ అలాగే నిల్చున్నాను.

బాబా నాకేసి చూస్తూ – ఏమిటీ ఇంకా అన్నట్లు చూశారు.

నా మనస్సులో వున్న బాధంతా వెళ్ళగక్కుతూ ఎందుకు బాబా, ముందేమో ఆ కుక్కను 20 మైళ్ళు తీసుకెళ్ళి వదిలిపెట్టమన్నావు.

తీరా అంతదూరం నేను తీసుకెళ్ళలేనంటే, సరే 11 మైళ్ళు కచ్చితంగా తీసుకెళ్ళి వదిలిపెట్టమన్నావు.

తీరా, అది 11 మైళ్ళు తీసుకెళ్ళాక చచ్చిపోయింది.

అలా దాన్ని చంపేయమంటే దాన్ని ఇక్కడే, ఐదు నిముషాల్లో చంపిపారేసేవాడిని కదా!! నన్నెందుకు ఇలా కష్టపెట్టావ్. అది ఎక్కడ చస్తే మనకు ఒరిగేదేమిటి? ఇక్కడనా? లేదా 11 మైళ్ళ దగ్గరనా? ఏమిటి బాబా? ఇందులోని మర్మం అని నేను బాబాను గట్టిగానే అడిగాను.

దాంతో బాబా నన్ను తన గదిలోకి రమ్మని వెంట తీసుకెళ్ళారు.

ఆ తర్వాత ఒక కర్రపుల్ల లాంటిది తీసుకుని ఒక గీత లాంటిది గీయమన్నారు. ఒకసారి గీసిన దానిని బాబా తన కాలితో చెరిపివేస్తూ, మరో గీత గీయమన్నారు. అప్పుడు బాబా ఇలా ప్రకటించారు.

భారతదేశం రెండుగా విభజింపబడుతుందని, ఒకటి భారతదేశం, రెండు – పాకిస్థాన్‌గా విభజింపబడుతుందని ప్రకటించారు.

ఆ తర్వాత నాలుగేళ్ళకు బాబా మాటలు నిజమయినాయి.

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చింది.

దేశం రెండుగా చీలింది.

అలాగే దేశ సరిహద్దుల విషయంలో సరిగ్గా ఆ పదకొండో మైలురాయి దగ్గరే పీటముడి పడింది.

ఇరుదేశాల సరిహద్దు రేఖ ఆ 11వ మైలురాయి దగ్గరా?

లేక 20వ మైలురాయి దగ్గరా అని నేటికీ చిక్కు ప్రశ్నగానే నిల్చింది.

ఇదంతా అవతారుని దైవీ ప్రణాళికలో భాగమని

నాకప్పుడు తెలియదు సుమీ!!

# సచ్ఛితానంద - పరమానంద

అది1949 డిసెంబర్.

నేను బాబాతో పాటు 'పసర్నీ' అనే ప్రాంతంలో వున్నాను.

ఒకరోజున అలా రోడ్డుపై నడుస్తూ, ఒక అందమైన అమ్మాయిని చూసాను.

అప్పటినుంచీ ఏదో తెలియని, తెగని ఆలోచనలు నా మనస్సులో నన్ను వెంటాడుతున్నట్లుంది.

ఆ రోజు రాత్రి బాబా దగ్గరకు కాపలా డ్యూటీకి వెళ్ళాను.

ఆ సమయంలో కూడా ఆ అమ్మాయి తాలూకు ఆలోచనలు నన్ను వెంటాడుతున్నాయి. బాబా నన్నుచూసి, అలా వున్నానేమని? ప్రశ్నించారు.

నేను బాబాకు ఉన్నది ఉన్నట్లు చెప్పాను.

అప్పుడు బాబా ఒక తెల్ల కాగితం తీసుకుని దానిపై **'సచ్ఛితానంద - పరమానంద, మెహెర్‌బాబా - విజ్ఞానంద'** అని రాసి ప్రతిరోజూ 15 సార్లు, ఓ వారం రోజులు పఠించమన్నారు.

ఆ పదాలు నేను పాడుతుంటే బాబా నాకు ట్యూన్ ఎలా వుండాలో కూడా చెప్పారు.

ఆ దరిమిలా నాలుగు రోజులు గడిచాక నాలో ఆ ఆలోచనలు సమసిపోయాయి. బాబాకు అదే చెప్పాను. దివ్యావతారునికి తెలియనిది ఏముంటుంది? ఇప్పుడెలా వుందని తిరిగి బాబా అడిగి తెలుసుకున్నారు.

## రాజాం

ఫిబ్రవరి 25న అవతార్ మెహెర్‌బాబా 118 వ జన్మదినోత్సవాన్ని శ్రీకాకుళం జిల్లా రాజాంలో ఘనంగా జరుపుకున్నట్లు బాబా ప్రేమికులు శ్రీ పివి రమణమూర్తి తెలిపారు. అదే రోజున సాయంత్రం పురవీధులలో బాబా చిత్రపటాన్ని ఊరేగింపుగా బాబా నామ సంకీర్తన చేశామని ఆయన అన్నారు.





# అవతార్ మెహెర్‌బాబా 118వ జన్మదిన మహోత్సవము 2012 ఫిబ్రవరి 25, శనివారము

## కామారెడ్డి

అవతార్ మెహెర్‌బాబా 118వ జన్మదిన మహోత్సవము స్థానిక అవతార్ మెహెర్‌బాబా కామారెడ్డి సెంటర్ నుందు 25.02.2012 శనివారము రోజున జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## గోదావరిఖని

25.02.2012 శనివారం రోజున ఉ. 5.00 గం. అవతార్ మెహెర్‌బాబా జనన సమయమున హారతి, పండుగ రమణ, హైదరాబాద్ గారిచే ఉ. 8.05 ని.లకు సప్తవర్ణ పతాక ఆవిష్కరణ, అనంతరం ధుని ప్రజ్వలన జరిగింది. శ్రీ ఎం. రాజారావు, శ్రీ సత్తయ్య, హైదరాబాద్, శ్రీ బాలసాని స్వామి గౌడ్, యం.డి. సిటీ కేబుల్, గోదావరిఖని. తదితరులు పాల్గొన్నారు. తదుపరి శ్రీ పండుగ రమణ **మాట - పాట** నిర్వహించారు. అనంతరం ఉదయం 10.35 ని.లకు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపినట్లు శ్రీ రామోహన్‌రావు, అధ్యక్షులు, గోదావరిఖని సెంటరు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజమండ్రి

25.02.2012 శనివారం మరియు 26.02.2012 ఆదివారం రోజున అవతార్ మెహెర్‌బాబా సెంటరు, గుమ్మడిదలవారి వీధి, రాజమండ్రిలో మెహెర్‌బాబా 118వ జన్మదినోత్సవ వేడుకలు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## కాకినాడ-రామారావుపేట

అవతార్ మెహెర్‌బాబా కాకినాడ కేంద్రంలో (రామారావుపేట) అవతార్ మెహెర్‌బాబా 118వ జన్మదిన వేడుకలు 24.02.2012 మరియు 25.02.2012 తేదీలలో జరుపుకుంటున్నట్లు కార్యదర్శి ఎస్.వి. ప్రసాద్ ఆహ్వానం పంపారు.

## పార్వతీపురం

అవతార్ మెహెర్‌బాబా 118వ జయంత్యుత్సవ వేడుకలు 01.02.2012 నుండి 25.02.2012 వరకు పార్వతీపురం కేంద్రములో జరిపినట్లు డా॥ మంచిపల్లి శ్రీరాములు, అధ్యక్షులు,ఎ. త్రినాధం, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్వజ్ఞుడు...

మెహెరాజాద్‌లో మనోనాశ్ కాబిన్‌లో బాబా మండలి ప్రేమికుడైన ఏరుచ్ పడక గదిలోని ఆజ్‌బెస్టాస్ గోడలపై – చేతితో రాసిన పైరెండు మాటలు కనిపిస్తాయి.

బాబా ప్రేమికులు చాలామంది ఈ మాటలు చూసేవుంటారు.

గమనించే వుంటారు. అంతేకాదు ఈ మాటలు వెనుక దాగివున్న గూడార్థం కూడా వారికి తెలిసే వుంటుంది. ఐతే, ఈ మాటల గురించి ఏమాత్రం తెలియనివారి కోసం ఈ మాటల వెనుక దాగివున్న ప్రధానాంశాన్ని తెలియజేయాలని ఈ శీర్షికను ప్రచురిస్తున్నాం.

ఈ దఫా ఎప్పుడైనా మెహెరాజాద్ వెళితే, ఈ మాటల్ని జాగ్రత్తగా పరిశీలించవల్సింది.

బాబా మండలి ప్రేమికుడు సో. ఏరుచ్ మెహెర్‌బాబాకు అత్యంత సన్నిహితంగా, మౌనవతారుని వాణిగా (Tongue of the God ) బాబా భక్తులందరికీ పరిచయం.

అంతేకాదు, ప్రతి నిత్యం పలు ప్రాంతాల నుండి మెహెర్‌బాబాకు వచ్చే ఉత్తరాలు అన్నింటినీ చింపి, బాబా ఎదుట చదివి ఆయనకి వినిపించేవాడాయన.

ఆ దరిమిలా బాబా ఇచ్చిన సూచనలు ఆధారంగా అవతారుని తరపున ఆయా ఉత్తరాలకు జవాబు రాసి తిరుగుటపాలో ఏరుచ్ పంపేవాడు.

ఈ విషయంలో ఏరుచ్ చాలా శ్రద్ధగా వుండేవాడు.

ఎంత చిన్న లేఖ వచ్చినా, దాన్ని బాబాకు చదివి వినిపించి ఠంచనుగా జవాబు రాసి పోస్టు చేసేవాడాయన. బాబా ప్రేమికులలో చాలామంది, ముఖ్యంగా తెలుగు వారింట ప్రతి ఇంట్లో ఆ మాదిరిగా ఏరుచ్ వారికి రాసిన ఉత్తరాలు కనీసం ఒక అరడజను పైగానే ఉంటాయి. బాబా ప్రేమికుల ఇళ్ళలో ఏ శుభకార్యం జరుగుతున్నా, వారికి ఏ మాత్రం చిన్న కష్టం వచ్చినా, ఆ రోజుల్లో మెహెర్‌బాబాకు ఆయన ప్రేమికులు నేరుగా లేఖలు రాసేవారు.

పెళ్ళి శుభలేఖలు మునుముందుగా మెహెరాజాద్ బాబా అడ్రస్సుకు పంపేవారు.

వాటన్నింటినీ సరైన రీతిలో బాబా ఎదుట చదివి వినిపించి, బాబా సూచనలు, ఆశీశ్శులతో తగిన జవాబులు ఏరుచ్ రాసి పంపేవాడు.

ఏరుచ్ నిత్యకృత్యంలో ఇదొక ప్రధానమైన పని.

1950వ దశకం నుండి బాబావారి చెంతనే ఏరుచ్ వున్నాడు. బాబా నుండి నేరుగా డిక్టేషన్ తీసుకుని భగవద్వచనం వంటి ఉద్గ్రంథం కూడా ఆయన రాశాడు. మెహెర్‌బాబాలోని దివ్యత్వాన్ని తెలుసుకున్న ధన్యుడు సో. ఏరుచ్.

ఐతే, 1969 జనవరికి ముందు రోజుల్లో తన ఆరోగ్య కారణాల దృష్ట్యా, బాబా ఏమన్నారంటే, తనకు వచ్చిన ఉత్తరాలన్నింటికీ జవాబులు ఏరుచ్‌నే స్వయంగా రాయమని





ఆదేశించారు. తన ఎదుట చదివి వినిపించాల్సిన అవసరం కూడా లేదని బాబా చెప్పారు.

దాంతో ఏరుచ్ బాధ్యత మరింత పెరిగినట్లయింది. బాబా తరపున, బాబా సూచనలు లేకుండా ఉత్తరం రాసి వాటికి జవాబు రాయడం అంత సులువైన విషయం కాదు కదా!

ఐనా కూడా బాబాతో ఆయనకున్న నాలుగు దశాబ్దాల సాన్నిహిత్యంతో ఏరుచ్ ఆ పనిని సమర్థవంతంగానే నిర్వహించాడు.

ఇదిఇలా వుండగా ఒక రోజున ఏరుచ్ తన చిన్న పడక గదిలో కూర్చుని వచ్చిన ఉత్తరాలకు శ్రద్ధగా సమాధానాలు రాసుకుంటుంటే స్త్రీ మండలి ప్రేమికురాలు డా॥ గోహెర్ వచ్చి బాబా వారిచ్చిన రెండు పంక్తులు హిందీలో వున్న ఒక విశేష సమాచారాన్ని ఏరుచ్‌కి అందజేసింది. ఆ పద్యం హిందీలో ఉంది. హిందీలోని ఆ రెండు లైన్ల పద్యాన్ని తెలుగులో రాసుకుంటే, ఆ పద్యం ఇలా వుంటుంది.

**అంజాన్ బన్ రహే హై,**

**మగర్ జాన్తే తో హై !**

ఇందుకు తెలుగులో సమానార్థంగా చెప్పుకోవాలంటే,

'నాకేమీ తెలియదనుకున్నా –

తెలుసుకో – నాకన్నీ తెలుసునని'

క్లుప్తంగా స్వేచ్ఛానువాదంలో మన తెలుగులో అర్థం చెప్పుకోవచ్చు.

అవతారుడు సర్వజ్ఞుడు. ఆయనకన్నీ తెలుసు. త్రికాలాలలో జరిగేవన్నీ ఆయనకు అవగతమే. ఐతే, ఏమీ తెలియదన్నట్లు ఆయన వుంటాడు. బాబాకు వచ్చిన ఉత్తరాలను ఏరుచ్ బాబా ఎదుట చదివి వినిపించకుండా, బాబావారిచ్చే సూచనలు లేకుండా, తనంతట తానుగా సమాధానాలు పంపడం గురించి ఓ హెచ్చరికగా బాబా ఈ చిన్న పద్యాన్ని ఏరుచ్‌కి పంపారు. ఆ ఉత్తరాలలోని సారాంశం నాకు తెలియదనుకోవద్దని బాబా చేసిన హెచ్చరిక అని చెప్పుకోవాలి. బాబా సర్వజ్ఞుడు. ఆయనకు అన్నీ తెలుసు అనే భావం గుర్తెరిగి, సరైన రీతిలో జవాబులు పంపమని సూచిస్తూ, బాబా ఈ పద్యాన్ని ఏరుచ్‌కు పంపారు.

మొదటిసారి డా॥ గోహెర్ బాబా నుండి ఈ రెండు పంక్తుల హిందీ పద్యంతో కూడిన సందేశం తీసుకొచ్చి ఏరుచ్‌కి గట్టిగా చదివి వినిపించి వెళ్ళిపోయింది. ఐతే, ఆ మరుక్షణంలోనే అన్నట్లు తిరిగి మరో ఐదు నిముషాలకు బాబా పంపారని చెబుతూ, డా॥ గోహెర్ ఆ పద్యాన్ని మరోమారు ఏరుచ్ ఎదుట చదివి వినిపించింది.

ఆ తర్వాత బాబా గదికి తిరిగి వెళ్ళిన డా॥ గోహెర్ , మరో ఐదు నిముషాలకు ఏరుచ్ ఎదుట ప్రత్యక్షమై బాబా సందేశాన్ని మరోమారు వల్లెవేసింది. ఈ దఫా ఏరుచ్ ఔనౌను. బాబా సందేశాన్ని నా మంచం ప్రక్కనే గల ఈ ఆజ్‌బస్టాస్ గోడపై రాశాను చూడు,

అని గోహెర్‌తో అన్నాడు. ఇక ఆపై ఆమె ఏరుచ్‌ని డిస్టర్బ్ చేయలేదు. నేటికీ ఆ రెండు పంక్తుల పద్యం, ఏరుచ్ గది గోడలపై రాసిన దాన్ని మనం చూడొచ్చు. బహుశా బాబా భావితరాల వారి కోసం ఆనాడు ఏరుచ్ చేత ఆ మాదిరిగా రాయించారేమోనని నేడు మనం భావించాలి!! **అంజాన్ బన్ రహే హై, మగర్ జాన్తే తో హై !**

## రాష్ట్ర గవర్నరు గారికి జ్ఞాపికగా 'గాడ్ స్పీక్స్'

రాష్ట్ర గవర్నరు శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ గారికి శ్రీ మల్లాది కృష్ణానంద్ **'గాడ్ స్పీక్స్'** గ్రంథాన్ని జ్ఞాపికగా బహుకరించారు. మార్చి 6న రాజభవన్ – దర్బార్‌హాలులో జరిగిన ఒక పుస్తకావిష్కరణ సభానంతరం శ్రీ మల్లాది కృష్ణానంద్, – మాన్యశ్రీ రాష్ట్ర గవర్నరు గారికి **మెహెర్‌బాబా స్వీయ రచన–'గాడ్ స్పీక్స్'** జ్ఞాపికగా అందజేశారు.







# జంట నగరాలలో...



అవతార్ మెహెర్‌బాబా 118వ జన్మదినోత్సవాలను జంట నగరాలలోని పలు ప్రాంతాల్లో, పలువురి ఇండ్లలో 2012 ఫిబ్రవరి 25 కంటే 118 రోజుల ముందు నుండే బాబా ప్రేమిక సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రధానంగా మెహెర్‌బాబా జన్మదిన వేడుకలను ఫిబ్రవరి 25 తెల్లవారు ఝామున 5 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జూబ్లి సెంటర్‌లో, తిరిగి అదేరోజు సా. 5 నుండి రా. 8.30 వరకు ఈసామియా బజార్‌లోని కోఠి సెంటర్‌లో ప్రత్యేక ప్రేమిక సహవాస్‌లు నిర్వహించారు.

ఆ తదుపరి ఫిబ్రవరి 26న మల్కాజ్‌గిరి సెంటర్‌లో, ఫిబ్రవరి 27 మైలార్‌గడ్డ, సికింద్రాబాద్ సెంటర్‌లో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.

మెహెరాబాద్‌లోని సమాధి ప్రాంగణం – అలాగే దిగువ, ఎగువ మెహెరాబాద్‌లలో గల మెహెర్‌బాబా దర్శనీయ స్థలాలను వివరిస్తూ, ఒక ఎగ్జిబిషన్ మోడల్‌ను శ్రీమతి నోరి స్వర్ణ సూర్యనారాయణ, శ్రీ ఎ.యస్.జగన్నాథ్, శ్రీమతి గౌరి, శ్రీమతి రమాదేవి, శ్రీమతి చారుమతి ఏర్పాటుచేశారు.

ఈ మోడల్‌ను ప్రేమికుల సందర్శనార్థం జూబ్లి సెంటర్‌లో, ఆ తదుపరి కోఠి సెంటర్‌లో ప్రదర్శించారు. క్రొత్త బాబా ప్రేమికులకు మెహెరాబాద్ బాబా సమాధి ప్రాంగణం గురించి ఒక అవగాహన కల్గించేదిలా వుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఫిబ్రవరి 27న కోఠి సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. 75 మంది బాబా ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిడుగు – పిడుగే!

శ్రీ పిడుగు అప్పారావు 118వ జన్మదిన కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రతి సత్సంగ్, సహవాస్ కార్యక్రమాలన్నింటికీ అందరికంటే ముందుగా ఠంచనుగా సమయానికి హాజరయి కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు.

మల్కాజ్‌గిరి సెంటర్‌లో శ్రీ వి.ఆర్.కె.శర్మ వ్యాఖ్యానంతో, శ్రీ బి.శ్రీనివాస్ 'సత్యాన్వేషణ' – ఏకపాత్రాభినయాన్ని చక్కగా పోషించారు. మెహెర్‌బాబా జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి ఆదివారం తెల్లవారు ఝూమున 5 గంటల నుండి 6 గంటల దాకా నగర సంకీర్తనలు, 118 రోజులపాటు ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు సత్సంగ్ కార్యక్రమాలతో అవతార నామం ఈ ఏడాది పొడుగూతా వినపడేలా విజయకేతనంతో 2012 ఫిబ్రవరి 28తో ముగిసాయి.

*

# కర్నూలు

25.02.2012న బాబా జన్మదినోత్సవాలు కర్నూలు పట్టణంలో జి.యస్.ప్రకాశరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శ్రీ పి.యస్.కె.శర్మ, హైదరాబాద్ తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు.

## సీతారాం గారింట ప్రత్యేక సహవాస్

హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ బి.సీతారాం గారింట్లో 19.02.2012న సాయంత్రం 4 నుండి రాత్రి 8.30 వరకు ప్రత్యేక సహవాస్ జరిగింది. సహవాస్‌కు ముందు హైదరాబాద్ నగర వీధులలో అవతారుని చిత్రపటంతో ఒక పెద్ద శోభాయాత్ర కడు రమ్యంగా నిర్వహించారు.

# విజయనగరం

అవతార్ మెహెర్‌బాబా విజయనగర కేంద్రం 03.02.2012 నుండి 24.02.2012 వరకు ఒక్కొక్క ప్రేమికుని ఇంట్లో సంకీర్తన, భజనలు ఏర్పాటుచేసి, వాడవాడలా భగవంతుని నామము ప్రజలందరికీ తెలియజేయడమైంది. బాబావారి 118వ జన్మదినోత్సవాన్ని 25.02.2012 శనివారము నాడు కడు వైభవంగా కేంద్రంలో జరుపుకున్నాము. మూడు భాషలలో హారతులు, ప్రార్థలను జరిగాయి. 6 గంటలకు పురవీధులలో బాబా చిత్రపటముతో నగర సంకీర్తన జరిగింది. స్థానిక ప్రభుత్వ యోగాసుపత్రిలో 100 మంది రోగులుపైగా, పండ్ల వితరణ, బాబా చిత్రములు పంపిణీ జరిగింది. ప్రేమ సమాజములో శ్రీమతి ఉమానారాయణరావు గారి ద్వారా అన్నదానము ఏర్పాటు చేయబడింది. సేవా కార్యక్రమములో భాగంగా 'కుష్ఠ రోగులకు' అన్నదానము, వస్త్రదానము (దుప్పట్లు) బాబా చిత్రములు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమములో సర్వశ్రీ అఘోరపతి, సి.వై.చింతామణి, గోపాలస్వామి, రమణమూర్తి, రాజేశ్వరరావు, బాలి త్రినాధ్, సత్యం, ప్రకాశరావు, ఆలాగే, శ్రీమతి అనసూయమ్మ, లక్ష్మి, హేమలత, విజయలక్ష్మి, జగదాంబ. సూర్యకుమారి, శమంతకమణి తదితరులు పాల్గొన్నారు.





# పత్రిక నిలుపుదల

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక సభ్యత్వం గత ఏడాది నుంచి చెల్లించని వారి సంఖ్య సుమారు 200 మందికి పైగా వుంది.కాగా 2012 ఫిబ్రవరి సంచిక నుండి సభ్యత్వం చెల్లించని వారందరికీ పత్రిక నిలిపివేయవలెనని నిర్ణయించడమైనదిగా గమనించగలరు.

దయచేసి వీలుచూసుకుని త్వరలో తమ వార్షిక సభ్యత్వం చెల్లించి పత్రికా యాజమాన్యంతో సహకరించవల్సిందిగా మనవి

## పత్రిక రాకపోతేనో!

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో పత్రిక కాపీ కోసం శ్రీ వి.ఆర్.కె. శాస్త్రి, ( 9849242284),హైదరాబాద్‌ను సంప్రదించగలరు. లేదా, 995 955 3218 మొబైల్ నంబరుకు **SMS** చేయగలరు.

అలాగే మీ చిరునామాలో ఏదేని మార్పులూ–చేర్పులూ ఉంటే 995 955 3218కు **SMS** చేయగలరు. **మెహెర్‌బాబా పత్రికను ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు.**

# వివాహాలు

శ్రీమతి బొండపల్లి వరలక్ష్మి, శ్రీ బొండపల్లి అప్పల స్వామి గారి పుత్రుడు చి॥ రవీంద్రనాథ్ వివాహము చి॥ల॥సౌ॥ రమామహేశ్వరితో ది:09.03.2012 ఉ.06.59 ని.లకు ఆనం రోటరీ ఫంక్షన్ హాల్, రాజమండ్రిలో జరుపునట్లు ఆహ్వానం పంపినారు.

* * * * *

శ్రీమతి వాడ్రేవు గీతాంజలి, శ్రీ వాడ్రేవు నారాయణ రావు గారి కుమార్తె చి॥ల॥సౌ॥ మెహెర్ నిధి వివాహము చి॥ రవి శంకర్ శ్రీనివాస్‌తో ది:15.04.2012 రా.77.57 ని.లకు డాక్టర్స్ కాలనీ, జెడ్.పి. జంక్షన్, మహారాణి పేట, విశాఖపట్నంలో జరుపునట్లు ఆహ్వానం పంపినారు.

* * * * *

శ్రీమతి సొల్లేటి లలితాదేవి, శ్రీ సొల్లేటి నగేశ్వరాచారి గారి పుత్రిక చి॥ల॥సౌ॥ జీవన జ్యోతి వివాహము చి॥ నాగరాజు చారితో ది:26.02.2012 ఉ.11.40 ని.లకు శ్రీ సీతారాముల కళ్యాణ మండపము, శ్రీరామాలయము, కుకట్‌పల్లి, హైదరాబాద్‌లో జరుపునట్లు ఆహ్వానం పంపినారు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
పరమాత్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియతమ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.